ప్రయోగం.. విజ్ఞాన పథం

- సర్కారు బడుల్లో అధునాతన ల్యాబ్‌లు
- ఎంపీ నిధులు రూ.కోటి కేటాయింపు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన సైన్సు ల్యాబ్‌లు అందుబాటులోకి రానున్నాయి. విద్యార్థుల్లో సైన్సుపై ఆసక్తి పెంచి శాస్త్రీయ ఆలోచనలు, వినూత్న ఆవిష్కరణపై దృష్టి సారించేలా ఇవి ఉపకరించనున్నాయి. జిల్లాలో 50 పాఠశాలల్లో ఈ ల్యాబ్‌ల ఏర్పాటుకు రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ తన ఎంపీ లాడ్స్ నుంచి రూ. కోటి కేటాయించారు.

పీఎంశ్రీ పాఠశాలల తరహాలో.. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కార్పొరేట్ స్థాయి సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

ప్రయోగాలు చేస్తున్న విద్యార్థినులు

ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ)లో 26 ఉన్నత, రెండు యూపీ పాఠశాలల్లో గతంలోనే అధునాతన ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. ఇదే తరహాలో మరో 50 పాఠశాలల్లో నెలకొల్పనున్నారు.

పరికరాలు సిద్ధం.. ఒక్కో పాఠశాలకు రూ.2 లక్షల చొప్పున కేటాయించారు. ఈ నిధులతో సైన్సు ప్రయోగశాలలకు అవసరమైన పరికరాలను ఇప్పటికే కొనుగోలు చేశారు. వివిధ పరీక్షలకు అవసరమైన రసాయనాలు, సామగ్రిని పాఠశాలలకు పంపించారు. వీటితో పాటు ప్రతి విద్యార్థికి మినీ ల్యాప్‌టాప్ తరహా క్రోమ్ బుక్ ఇస్తారని సమగ్ర శిక్షా ఏపీసీ పి.శ్యాంసుందర్ తెలిపారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రయోగశాలలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.

ఆసక్తి పెంచేలా.. గ్రామీణ విద్యార్థులు సైన్స్‌లో ప్రయోగాత్మక ఆలోచనలపై దృష్టి సారించేలా ప్రోత్సహించేందుకు ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నాం.

- పాకా వెంకట సత్యనారాయణ, రాజ్యసభ సభ్యుడు

సర్వం సిద్ధం

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని నరసాపురం నియోజకవర్గంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. కలెక్టర్ నాగరాణి, కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. హెలిప్యాడ్ నిర్మాణం పూర్తయింది. క్యాడర్ సమావేశం, ప్రజా వేదికలను సిద్ధం చేశారు. ఆయన పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

సిద్ధమైన ప్రజావేదిక

అధికారుల పరిశీలన

పోలీసు శాఖ ఐజీ జీవీఆర్ అశోక్‌కుమార్, కలెక్టర్ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, జేసీ కేఆర్ కల్పశ్రీ తదితరులతో కలిసి పట్టణంలోని పొన్నపల్లి, ప్రధాన కూడళ్లు, మొగల్తూరులలో పర్యటించారు. ముఖ్యమంత్రి గోదావరిలో బోటులో ప్రయాణించనున్న ప్రాంతాన్ని పడవపై వెళ్లి పరిశీలించారు. సీఎం రోడ్డు షో చేసేందుకు అవసరమైన వాహన శ్రేణిని సిద్ధంగా ఉంచారు. నియోజకవర్గంలో సుమారు 1500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొగల్తూరులో వేదికల వద్ద, ప్రధాన కూడళ్లు, అక్కడి నుంచి నరసాపురం పట్టణం వరకూ పట్టణంలో ఉన్న ప్రధాన కూడళ్లు, పొన్నపల్లి, గోదావరి రేవుల వద్ద బందోబస్తుకు పోలీసులను నియమించారు.

పొన్నపల్లి రేవు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ, జేసీ

పురం.. అడుగుతోంది వరం

- ▲ నేడు నరసాపురానికి సీఎం చంద్రబాబు
- ▲ దీర్ఘకాలిక సమస్యలకు మోక్షం కలుగుతుందని ప్రజల ఆశ

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: గత తెదేపా హయాంలో చేపట్టిన పనులు వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఎక్కడి వాటిని అక్కడే వదిలేసి అయిదేళ్లు గడిపేసింది. ఒక్క రూపాయి కేటాయించక పనులు నేటికీ అలానే చూస్తున్నాయి. మంగళవారం నరసాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యలో నిలిచిపోయిన ఆయా పనులపై దృష్టి సారిస్తే విద్య, ఉపాధి, వసతుల కల్పనకు అడుగులు పడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగేళ్లయినా.. అద్దె భవనాల్లోనే

మత్స్య విశ్వవిద్యాలయం ప్రారంభమై నాలుగేళ్లయినా సొంత భవనాలు లేవు. గతంలో లిఖితపూడిలో శాశ్వత భవనాల నిర్మాణానికి భూములు కేటాయించారు. రూ. 40 కోట్లు నిధులు వెచ్చించి పునాదుల దశ వరకూ నిర్మించారు. తర్వాత వైకాపా ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. ఫలితంగా ఫిషరీస్ డిప్లొమ, బీఎఫ్ఎస్సీ, ఎంఎఫ్ఎస్సీ, పీహెచ్‌డీ కోర్సులు నిర్వహించాల్సి ఉన్నా.. కేవలం బీఎఫ్ఎస్సీ కోర్సుకు మాత్రమే పరిమితం చేశారు. వర్సిటీ అందుబాటులోకి వస్తే రొయ్యలు, చేపల వ్యాధుల గుర్తింపు, నివారణ, అధునాతన యాజమాన్య పద్ధతులపై పరిశోధనలు చేసే అవకాశం ఉంటుంది.

అపరిష్కృతంగా కాళీపట్నం భూ సమస్య

కాళీపట్నం రెవెన్యూ గ్రామంలోని భూ సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది. రెవెన్యూ గ్రామంలో ఏడు వేలకు సుమారు రెండు వేల ఎకరాల్లో ఆవాసాలు, కాలువలు, రహదారులున్నాయి. మిగిలిన అయిదు వేల ఎకరాల్లో మూడు వేల మంది రైతులు సాగు చేస్తున్నారు. ఆ భూములకు సుమారు పదిహేనేళ్ల కిందటి వరకూ క్రయ, విక్రయాలకు రిజిస్ట్రేషన్లు జరిగేవి. ప్రస్తుతం అవి నిలిచిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూములపై హక్కు కల్పించేందుకు ప్రభుత్వం 1945 కటాఫ్ తేదీ నుంచి 2025కు పొడిగించాలని కోరుతున్నారు.

పూర్తయితే 4 వేల ఎకరాలు సస్యశ్యామలం

మొగల్తూరు లాకుల వద్ద 2006లో కాలువ నిర్మాణం చేపట్టి వియర్ ఛానల్‌గా పేరు పెట్టారు. మొగల్తూరు మండలంలో మోడి, పేరుపాలెంనార్తు, పేరుపాలెంసౌత్‌లోని మోళ్లపర్రు వరకు సాగునీటిని అందించేలా ప్రణాళిక చేశారు. తొమ్మిది కిలోమీటర్ల మేర కాలువ, దానికి ఆరు ఉప కాలువల నిర్మాణాలను చేపట్టేందుకు రూ. 4.50 కోట్లు మంజూరు చేసి పనులను గుత్తేదారులకు అప్పగించింది. తర్వాత ఒక్క అడుగు ముందుకు పడలేదు. గత వైకాపా సర్కారులో పూర్తి చేసేందుకు రూ. 23 కోట్లు మంజూరు చేసినా.. బిల్లులు రావనే ఉద్దేశంతో గుత్తేదారులు ముందుకు రాలేదు. దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తే 4 వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయి.

కలల వారధి

✪ మొగల్తూరు-మోడి మధ్య వంతెన నిర్మాణం దశాబ్దాల నాటి కల. 2019 తెదేపా హయాంలో రూ. 10కోట్లు మంజూరు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పనులు చేపట్టకపోవడంతో నిధులు మురిగిపోయాయి. ఇది పూర్తయితే తీర ప్రాంత గ్రామాలైన పేరుపాలెం సౌత్, నార్త్, కేపీ పాలెం సౌత్, నార్త్, మోడి గ్రామాల ప్రజలకు మండల కేంద్రమైన మొగల్తూరు అనుసంధానమవుతుంది.

కళ్లు దానం చేద్దాం.. మరొకరికి చూపునిద్దాం

జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా.. ఏలూరు సర్వజన ఆసుపత్రి నుంచి అగ్నిమాపక కేంద్రం కూడలి వరకు నర్సింగ్ విద్యార్థినులు, వైద్యాధికారులు, వైద్యులు అవగాహన ప్రదర్శన చేపట్టారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులు ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. నేత్రదానాన్ని సామాజిక బాధ్యతగా తీసుకొని.. మరొకరికి చూపు ప్రసాదిద్దామని ఆసుపత్రి పర్యవేక్షకురాలు శ్యామల సూచించారు.

- న్యూస్‌టుడే, ఏలూరు టూటౌన్

ఓటు కావాలండీ

4,770 మంది దరఖాస్తు

ఈనాడు డిజిటల్, భీమవరం: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా జాబితాలో అభ్యంతరాల స్వీకరణ, మార్పులు, చేర్పుల గడువు ముగిసింది. కొత్తగా ఓటు నమోదుకు (ఫారం-6) 4,770, ముసాయిదా జాబితా నుంచి పేర్ల తొలగింపు, అభ్యంతరాలకు సంబంధించి (ఫారం-7) 165, మార్పులు, చేర్పులు, ఓటు బదిలీకి (ఫారం-8) 1,752 మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగా ఓటు నమోదుకు అత్యధికంగా ఉండి నియోజకవర్గం నుంచి 908 మంది దరఖాస్తు చేసుకోగా ముసాయిదా జాబితాలో పేర్ల తొలగింపు, అభ్యంతరాలకు భీమవరం నుంచి 56 వచ్చాయి.

నియోజకవర్గం	ఫారం-6	ఫారం-7	ఫారం-8
ఆచంట	545	9	156
పాలకొల్లు	692	22	175
నరసాపురం	753	33	300
భీమవరం	577	56	261
ఉండి	908	28	305
తణుకు	588	5	285
తాడేపల్లిగూడెం	707	12	270

● జిల్లావ్యాప్తంగా 2002 నాటి జాబితాతో మ్యాపింగ్ కాని, వివరాల్లో తప్పులున్న 1,92,587 మందికి నోటీసులు జారీ ఇచ్చారు. 1,43,274 విచారణ పూర్తికాగా 49,313 పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో భీమవరం నియోజకవర్గంలో అత్యధికంగా 15,408 ఉంటే అత్యల్పంగా నరసాపురం 328 ఉన్నాయి. వాటిని ఈ నెల 28లోగా పూర్తి చేసి అర్హుల జాబితాను అక్టోబరు 3న విడుదల చేయనున్నారు.

ICAR - INDIAN INSTITUTE OF OIL PALM RESEARCH
(D.A.R.E, Ministry of Agriculture & Farmer's Welfare, Govt.of India)
PEDAVEGI - 534 450
Eluru District, Andhra Pradesh, India

WALK-IN-INTERVIEW

Applications are invited from eligible candidates for engagement to the temporary positions of **Pollen Collector-cum-Pollinator, Assistant Pollinator-cum-Harvester and Data Analyst (IT) at ICAR-Indian Institute of Oil Palm Research (ICAR-IIOPR), Pedavegi.**

Pollen Collector-cum-Pollinator, Assistant Pollinator-cum-Harvester: Walk-in-Interview at **10:00A.M on 09.09.2026**

Data Analyst (IT): Written Test followed by Walk-in-Interview at **01:00 P.M on 09.09.2026**

For detailed eligibility criteria, terms & conditions and other details, please visit: https://iiopr.org.in/en/opportunities

Sd/- **Administrative Officer**

(c) eenadu

నియోజకవర్గ అభివృద్ధికి సువర్ణావకాశం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులకు దిశానిర్దేశం చేశారు. సీఎం పర్యటన నియోజకవర్గ అభివృద్ధికి సువర్ణావకాశం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు క్రమశిక్షణతో పర్యటన విజయవంతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న నాయకర్, రామరాజు తదితరులు

ఇక్కడే జిల్లా యంత్రాంగం

జిల్లా అధికార యంత్రాంగం అంతా నియోజకవర్గంలో ఏర్పాట్ల పర్యవేక్షణలో నిమగ్నమయ్యారు. పనుల పర్యవేక్షణ, ఒక్కొక్క అధికారికి ఒక్కో పనులు, వేదికలు, పింఛన్ల పంపిణీ తదితర ప్రాంతాల్లో పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ఎవరికి వారు ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు.

విస్తృతంగా తనిఖీ

ముఖ్యమంత్రి పర్యటన, పాల్గొననున్న ప్రాంతాల్లో అధికారులు డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

జాతీయ రహదారిపై ఆంక్షలు

216 జాతీయ రహదారిపై ప్రజా రవాణా, ఇతర వాహన రాకపోకలకు సమయానుకూలంగా ఆంక్షలు అమలు చేయనున్నామని ఎస్పీ [illegible] తెలిపారు. ముఖ్యమంత్రి రక్షణ చర్యలకు ఆటంకం లేకుండా.. ప్రజలు ఇబ్బందులు పడకుండా సమన్వయం చేస్తామన్నారు.

ముందుగానే చేరుకోవాలి

ప్రజావేదిక, క్యాడర్ సమావేశాల్లో పాల్గొనే వారంతా సీఎం రాకముందే అక్కడకు చేరుకోవాలని అధికారులు సూచించారు. ఆయన ఆయా సమావేశాల వద్దకు చేరుకున్న అనంతరం ఎవరినీ అనుమతించమని వెల్లడించారు.

అంతర సేద్యం.. జీవామృతం..

రైతేరాజు

సత్ఫలితాలు సాధిస్తున్న గిరిజన యువతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: డిగ్రీ పూర్తి చేసి.. ఉద్యోగం కోసం సమయం వృథా చేయకుండా సాగుపై మక్కువతో పొలం బాట పట్టారు.. బుట్టాయగూడెం మండలం కన్నారప్పాడుకు చెందిన కొండరెడ్డి తెగ గిరిజన యువతి చెదల వెంకటలక్ష్మి. తండ్రిని కోల్పోయిన ఆమె వ్యవసాయం చేస్తూ కుటుంబానికి ఆదరువయ్యారు. జీడిమామిడి తోటలో అంతర పంటలుగా మినుము, కంది పంటల సాగుతో పాటు, కూరగాయలు పండిస్తూ ఆదాయం పొందుతున్నారు. వెంకటలక్ష్మి కుటుంబానికి ఎకరం పొలం ఉంది. ఆ భూమిలో తండ్రి లచ్చిరెడ్డి జీడిమామిడి తోటను సాగు చేస్తూ వచ్చారు. అరకొర దిగుబడితో తండ్రి ఇబ్బందులు పడటాన్ని చూసిన ఆమె సాగులో సహకరించేవారు. బీఏ పూర్తి చేసిన తర్వాత నాలుగేళ్లగా తానే స్వయంగా వ్యవసాయం చేస్తున్నారు. తమకున్న జీడిమామిడి తోటలో అంతర పంటలు వేసి ఆదాయం సాధించవచ్చని గుర్తించారు. సేంద్రియ వ్యవసాయ విధానాన్ని అవలంబిస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారు. తండ్రి ఏడాది కిందట అనారోగ్యంతో చనిపోయారు. దీంతో తల్లి, తమ్ముడు, చెల్లి ఆలనాపాలనా చూసుకుంటూ ఆమె ఆధారంగా ఉన్నారు.

జీడిమామిడి తోటలో కూరగాయల సాగు

వెంకటలక్ష్మి

ఆరు క్వింటాళ్ల వరకు దిగుబడి

ఎకరం భూమిలో పెంచుతున్న జీడిమామిడి తోటకు కూలీలు, పోషక ఎరువుల కోసం ఏటా సుమారు రూ.5 వేల వరకు పెట్టుబడి పెడుతున్నారు. ఆరు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. పంటను అమ్మగా రూ.50 వేలకు పైగా ఆదాయం లభిస్తుందని ఆమె తెలిపారు. ఇదే తోటలో అంతర పంటలుగా మినుము, కంది పంటలను సాగు చేస్తున్నారు. సుమారు రూ.2 వేలు ఖర్చు అవుతుంది. రూ.15 వేలు మిగులుతుందని వివరించారు. ఈ రెండు పంటలు పూర్తయ్యాక ఏటీఎం విధానంలో ఆకు, తీగ, తదితర రకాల కూరగాయలు సాగు చేస్తున్నారు. అందుకు రూ.వెయ్యి మాత్రమే ఖర్చు అవుతుందని, నిరంతరం ఆదాయం వస్తుందని చెప్పారు. వ్యవసాయానికి అవసరమైన కషాయాలు, పంచగవ్య, జీవామృతం తదితరాలను సొంతంగా తయారు చేసుకుంటున్నామన్నారు. 'బీఏ పూర్తయ్యాక ఆర్థిక స్తోమత లేక చదువు ఆపేశా. నాన్నకు తోడ్పడ్డా. కొద్ది రోజులు మా గ్రామంలోని పాఠశాలలో విద్యా వాలంటీరుగా కూడా పనిచేశా. నాన్న చనిపోయాక సొంత భూమి ఉండటంతో వ్యవసాయం చేస్తున్నా. దాంతో పాటు ప్రకృతి వ్యవసాయ విభాగంలో స్థానికంగా ఐసీఆర్‌పీగా పని చేస్తూ మా చుట్టుపక్కల గ్రామాల వారికి సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నా' అని వెంకటలక్ష్మి తెలిపారు.

బంతి సాగులో సస్యరక్షణ

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బంతిసాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని ఏలూరు ఉద్యాన సహాయ సంచాలకులు సంతోష్ తెలిపారు.

బూడిద, ఆకుమచ్చ తెగుళ్లు: శీతాకాలంలో గాలిలో తేమ అధికంగా ఉండటంతో సోకుతాయి. వీటి వల్ల పూలు నాణ్యత తగ్గడం తోపాటు కుళ్లి పోతుంటాయి. నివారణకు: సాఫ్ 300 గ్రాములు లేదా కాంటాఫ్ 400ఎంఎల్ లేదా కస్టోడియా 250 ఎంఎల్ మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

రసం పీల్చే పురుగులు: నల్లి, తెల్లదోమ, పేనుబంక ఇవి ఆకులపై చేరి రసాన్ని పీల్చడం వల్ల దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. **నివారణ:** అట్టారా 100గ్రాములు లేదా కాన్ఫిడార్ 200ఎంఎల్ మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పచ్చ పురుగు, లద్దె పురుగు: పచ్చ పురుగు ఆకులపై చేరి ఆకుపై రంధ్రాలు చేస్తూ తింటాయి. లద్దె పురుగు ఆకుపై కత్తెర ఆకారంలో తినడంతో మొక్క ఎదుగుదల నిలిచి పూత రావడం తగ్గుతుంది. **నివారణ:** ప్రొక్లేమ్ 100గ్రాములు లేదా కొరాజిన్ 60ఎంఎల్ మందు 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పాము సార: బియ్యపు పురుగు ఆకు కింది భాగంలో చేరి పత్ర హరితాన్ని గోకి తింటాయి. దీనివల్ల కిరణజన్య సంయోగ క్రియ నిలిచిపోయి పంట దిగుబడి తగ్గుతుంది. **నివారణ:** అబామైసిన్ 100ఎంఎల్ లేదా ట్రైజోపాస్ 400ఎంఎల్ మందు 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

ప్రశ్న: ఆయిల్‌పామ్‌లో పీడ ఆశ తెగులు ఎలా నివారించాలి - గంగరాజు, బొర్రంపాలెం

సమాధానం: దీనిని మొదలు కుళ్లు తెగులు అని కూడా పిలుస్తారు. ఇది అత్యంత ప్రమాదకరమైన తెగులు. గానోడెర్మా అనే శిలీంద్రం వల్ల ఆశిస్తుంది. చెట్టు కింది వరుస ఉన్న ఆకులు పసుపు రంగులోకి మారి ఎండిపోయి రాలిపోతాయి. కాండం కింది భాగం కుళ్లిపోతుంది. తెగులు తీవ్రత ఎక్కువైతే కాండం భాగంలో గోధుమ రంగులో గట్టిగా ఉంటే పుట్టగొడుగు మాదిరి ఫంగస్ ఏర్పడుతుంది. క్రమంగా చెట్టు చనిపోతుంది. తెగులు సోకి చనిపోయిన లేదా ఎండిపోయిన చెట్లను వేర్లతో సహా పూర్తిగా పెకలించి దహనం చేయాలి. నీరు నిల్వ ఉండకుండా నీటి పారుదల సౌకర్యం కల్పించాలి. తెగులు ఆరంభ దశలో ఉంటే సిఫారసు చేసిన శిలీంద్ర నాశినులను చెట్టు మొదళ్లలో వేర్ల చుట్టూ తడిసేలా పోయాలి.

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

డా.సీహెచ్ కిరణ్ కుమార్
ప్రధాన శాస్త్రవేత్త
కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు
© చరవాణి
73826 33692

నల్లమొప్ప తెగులుతో నష్టం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వాచెరువుల్లో సాగు చేస్తున్న వనామీ రొయ్యలకు ఇటీవల నల్లమొప్ప వ్యాధి సోకి మృత్యువాత పడుతున్నాయి. దీని నివారణకు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆక్వారంగ నిపుణుడు అడబాల గోపాలరావు సూచించారు. అధిక మేత వినియోగంతో చెరువు అడుగుకు చేరి అవి కుళ్లిపోవడంతో వాటి నుంచి అమ్మోనియో, నైట్రైట్ వంటి విషవాయువులు వెలువడుతున్నాయి. వాటి ప్రభావంతో మొప్పలు నలుపు రంగులోకి మారి రోగాల బారిన పడుతున్నాయి. ఈ వ్యాధి సోకిన రొయ్యలు ఆక్సిజన్ తీసుకోలేక నీటిపై ఈదుతాయి. రైతులు వెంటనే అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టకుంటే అవి మృత్యువాత పడతాయి. ఈ వ్యాధి నిరోధకానికి అవసరమైన మేరకు చెరువులో ప్రొబయోటిక్స్ వినియోగించాలి. చెరువుల్లో అవసరం మేరకు మేత వినియోగించాలి. జియోలైట్ చల్లాలి. ప్రభుత్వం నిషేధించిన యాంటీబయోటిక్స్ వినియోగించకూడదని గోపాలరావు సూచించారు.

ఉద్యోగుల సమస్యలపై ఐక్య పోరాటం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని ఏపీ ఐకాస- అమరావతి జిల్లా ఛైర్మన్ ఐవీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన సోమవారం కలెక్టర్ నాగరాణికి ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన నోటీసును అందజేశారు. కార్యాచరణ పూర్తయ్యే వరకు 'సీఎం సార్.. మా డబ్బులు మాకివ్వండి' నినాదాన్ని వాట్సాప్ ప్రొఫైల్‌గా పెట్టుకోవాలని ఉద్యోగులకు సూచించారు. నాయకులు అల్లం నారాయణ, సుగుణసంధ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ నాగరాణికి నోటీసు అందజేస్తున్న ఐకాస ప్రతినిధులు

జిల్లా ప్రజారవాణాధికారిగా సుబ్రహ్మణ్యం

రాయలం (భీమవరం అర్బన్), న్యూస్‌టుడే: జిల్లా ప్రజారవాణాధికారిగా ఎ.సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. తిరువూరు డిపో మేనేజర్‌గా పని చేస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై ఇక్కడికి రానున్నారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపడతారని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన గిరిధర్‌కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు.

డీఎంహెచ్‌వోగా భరతలక్ష్మి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో సీహెచ్‌వీ భరతలక్ష్మిని పశ్చిమగోదావరి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణిగా ప్రభుత్వం నియమించింది. సోమవారం రాత్రి ఈ మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి.

12న మెగా ఉద్యోగ మేళా

పవరుపేట(ఏలూరు కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో నిరుద్యోగ యువత సౌకర్యార్థం ఈ నెల 12న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో మేళా ఏర్పాట్లపై జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబుతో సోమవారం ఆమె చర్చించారు. చిత్తూరు జిల్లాకు చెందిన గ్రీన్‌టెక్ ఇండియా ప్రైవేటు సంస్థలో 800 మెషీన్ ఆపరేటర్ ఉద్యోగాల భర్తీకి మేళా జరుగుతుందన్నారు. స్వర్ణ/ వార్డు శాఖ కౌశలం కార్యక్రమం ద్వారా నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన 2,303 మందితోపాటు అర్హత కలిగిన నిరుద్యోగులు హాజరు కావచ్చని ఆమె పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్‌కు రాష్ట్ర స్థాయి అవార్డులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థకు రాష్ట్ర స్థాయి అవార్డులు లభించినట్లు కలెక్టరేట్ అధికారులు సోమవారం తెలిపారు. 2025-26 సంవత్సరానికి కలెక్టర్ నాగరాణి, 2024-25 సంవత్సరానికి నాటి జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి స్వర్ణ పతకాలు అందుకోనున్నారని వెల్లడించారు. సెప్టెంబరు 1న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ అవార్డులు అందజేస్తారని తెలిపారు.

జగదాంబ సేవలు నిరుపమానం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సీఈవో పి.జగదాంబ ఏళ్లుగా నిరుపమాన సేవలందించారని దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు కొనియాడారు. పి.జగదాంబ ఉద్యోగ విరమణ సందర్భంగా.. స్థానిక క్రాంతి కల్యాణ మండపంలో సోమవారం రాత్రి అభినందన సభ నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరై ఆమెను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖలోని వివిధ హోదాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంలో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. జడ్పీ డిప్యూటీ సీఈవో కె.భీమేశ్వర్, జడ్పీ కార్యాలయ పరిపాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ సీఈవోకు మొక్క ఇస్తున్న ధర్మరాజు, చిత్రంలో ప్రభాకర్ తదితరులు

12 నుంచి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తణుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా సెప్టెంబరు 12, 13 తేదీల్లో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీడీ నాగేశ్వరరావు, ఎస్.సూర్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మాస్టర్స్ క్రీడాకారులు హాజరవుతారని చెప్పారు. తణుకు చిట్టూరి ఇంద్రయ్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 4న జిల్లా స్థాయి ఎంపికలు ఉంటాయన్నారు. 30 ఏళ్లు పైబడిన క్రీడాకారులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 98852 74122, 99893 63978 నంబర్లను సంప్రదించాలని వారు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తేలాలి గుట్టు.. తేల్చాలి లోగుట్టు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

ఒకటి పొరపాటు.. రెండోది గ్రహపాటు.. పదేపదే కొనసాగితే అవినీతి అన్నట్లు ఏడేళ్ల కిందట ఏలూరు నగరపాలక సంస్థ జనన మరణ విభాగంలో అక్రమాలు సాగాయి. ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా 164 నకిలీ జనన మరణ ధ్రువపత్రాలు సృష్టించారు. ఈ దందాలో రూ.లక్షలు మారాయి. ఒక్కో ధ్రువపత్రానికి స్థాయిని బట్టి రూ.25 వేల నుంచి రూ.60 వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలున్నాయి. దీనిపై ఇటీవల అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. నివేదికను కుటుంబ సంక్షేమ ప్రజారోగ్య శాఖ రాష్ట్ర కార్యాలయానికి పంపారు. అక్కడ పరిశీలనానంతరం బాధ్యులపై చర్యలు చేపట్టనున్నారు.

క్రిమినల్‌తో పాటు శాఖాపరమైన చర్యలు?.. ఈ నకిలీ ధ్రువపత్రాల కుంభకోణం 2018-19 మధ్య జరిగింది. అప్పట్లో జనన, మరణ విభాగంలో ఇద్దరు ఉద్యోగులు పని చేశారు. ప్రస్తుతం వారిద్దరూ వేర్వేరు చోట్ల విధులు నిర్వర్తిస్తున్నారు. వారిని ఇటీవల పిలిపించి దఫదఫాలుగా విచారించారు. అప్పట్లో ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లుగా పని చేశారు. ప్రస్తుతం పూర్తి స్థాయి విచారణ చేపట్టిన నేపథ్యంలో.. బాధ్యులపై ఐపీసీ సెక్షన్ల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖాపరంగానూ చర్యలు ఉండనున్నాయి. ధ్రువపత్రాలు పొందిన వారిపైనా చర్యలు తీసుకోనున్నారు.

జనన మరణాల నకిలీ ధ్రువపత్రాల విచారణ పూర్తి

మూడింటిపై అనుమానంతో.. అప్పట్లో మూడు ధ్రువపత్రాలపై అధికారులకు అనుమానం రావడంతో.. వాటిపై ఆరా తీశారు. జనన, మరణ విభాగాల్లో జారీ చేసిన తేదీ ఆధారంగా ఆసుపత్రిలో దస్త్రాలు పరిశీలించగా.. ఆ తేదీలో పుట్టినట్లు లేకపోవడాన్ని గమనించారు. ఆ విభాగంలో మరిన్ని దస్త్రాలు తనిఖీ చేయగా. . 145 జనన, 19 మరణ ధ్రువపత్రాలు నకిలీవని తేలింది. ఎక్కడో చనిపోతే ఇంటి వద్దే చనిపోయినట్లు ధ్రువపత్రం ఇవ్వడం, తేదీలు తారుమారు చేయడం, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం లేకపోయినా.. ఇతరులకు వారసత్వ పత్రమివ్వడం, క్షేత్రస్థాయి పరిశీలన చేయకపోవడం తదితర అవకతవకలకు పాల్పడ్డారని తెలిసింది.

ఆరోగ్య సహాయకుల నియామకాల్లో అవకతవకలు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఆరోగ్య సహాయకుల నియామకాల్లో అక్రమాలకు పాల్పడిన కేసులో ఏలూరు నగరపాలక సంస్థ గత కమిషనర్ ఆకుమల్ల మోహనరావు, కార్యాలయ పర్యవేక్షకుడు కేవీఎస్ఆర్ఎస్ఎస్ శర్మపై క్రమశిక్షణ, శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ సోమవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వివరాల్లోకి వెళితే.. అప్పట్లో నిబంధనలకు విరుద్ధంగా నలుగురు అనర్హులకు ఆరోగ్య సహాయకులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. దీనిపై ఆరోపణలు రావడంతో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ చేపట్టారు. నిబంధనల ఉల్లంఘన నిజమేనని తేలడంతో చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందిన మోహనరావు, కేవీఎస్ఆర్ఎస్ఎస్ శర్మ పింఛనులో కోత విధించేలా చర్యలు చేపట్టారు.

ఉడకని అన్నం.. రుచించని కూరలు

బాలల హక్కుల కమిషన్ సభ్యుడి దృష్టికి సమస్యలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గురుకులాలు, పాఠశాలల్లో విద్యార్థులతో మెస్ కమిటీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు వి.గాంధీబాబు కోరారు. జంగారెడ్డిగూడెంలో సోమవారం సాయంత్రం పర్యటించిన ఆయన స్థానిక ఎస్సీ బాలికల గురుకులం, జడ్పీ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మెనూ, పాఠ్యాంశాల బోధన, ఇతర మౌలిక సమస్యలకు సంబంధించి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేపర్లపై రాయించారు. గురుకులంలో ఉన్న పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయని గాంధీబాబు చెప్పారు. ఇక్కడ ప్రధానంగా పిల్లల్లో రక్తహీనత ఉందన్నారు. తెలుగు పాఠాలు అర్థం కావడం లేదని కొందరు రాశారన్నారు. మరుగుదొడ్లు ఉన్నా.. శుభ్రత సరిగా లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సీనియర్స్ కొందరు ర్యాగింగ్ తరహాలో ఇబ్బంది పెడుతున్నారని జూనియర్లు లేఖ ద్వారా తన దృష్టికి తెచ్చారన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న గాంధీబాబు

వండింది 40 కిలోలే.. ఎస్సీ బాలికల గురుకులంలో సోమవారం రాత్రి భోజనంలో 50 కిలోలు బెండకాయలు వండాలి. కానీ 40 కిలోలే వండారు. దీని వల్ల పిల్లలకు కూర తగ్గుతుంది. ఇక్కడి వంట గదిని పరిశీలించిన సమయంలో ఈ విషయం తన దృష్టికి వచ్చిందని గాంధీబాబు చెప్పారు. తగ్గిన కూరగాయలకు బదులు టమోటాలు వేస్తామని ఉపాధ్యాయినులు చెబుతున్నారన్నారు. దీని వల్ల పిల్లలకు నష్టం కలుగుతుందన్నారు. ఇక్కడ గుర్తించిన అన్ని విషయాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని ఆయన పేర్కొన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల ఇబ్బందితోపాటు అన్నం ఉడకడం లేదని, రుచిగా ఉండని విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. జిల్లా బాలల సంరక్షణాధికారిణి సూర్యచక్రవేణి, జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ పీవో పి.బ్యూల, ఎంఈవోలు బి.రాముడు, రాములు పాల్గొన్నారు.

భార్యతో విభేదాలు.. భర్త ఆత్మహత్య

ముదినేపల్లి, న్యూస్‌టుడే: భార్యతో విభేదాలు, ఆస్తి విషయంలో నెలకొన్న వివాదాల నేపథ్యంలో మనస్తాపానికి గురైన భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చిగురుకోట శివారు మీగడాపురంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చెందిన జి.వంశీకృష్ణ (43)కు సృజనతో వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయిదేళ్లుగా దంపతుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లలతో పాటు సృజన పుట్టింటి దగ్గర ఉంటున్నారు. పలుమార్లు కాపురానికి రావాలని వంశీకృష్ణ కోరినా ఆమె అంగీకరించలేదని, ఆస్తిలో వాటా కోరినట్లు అతని తల్లి సత్యవతి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం తల్లితో కలిసి భోజనం చేసి గదిలోకి వెళ్లి పడుకున్న వంశీకృష్ణ ఎంతకీ రాకపోవడంతో రాత్రి 9 గంటల సమయానికి కిటికీలో నుంచి చూడగా చీరతో సీలింగ్‌కు ఉరివేసుకుని కనిపించారు. మృతుడి తల్లి సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ ప్రదీప్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు సోమవారం అప్పగించారు.

పులి ఎక్కడుందో

పోలవరం, న్యూస్‌టుడే: నాలుగు రోజులుగా ప్రాజెక్టు పరిసరాల్లో తిరుగుతున్న పెద్దపులి జాడ సోమవారం కానరాక అటవీశాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. పాతమామిడిగొంది సమీపంలో స్పిల్‌ఛానల్‌ను అనుకుని ఉన్న 902 కొండపై ఆదివారం అర్ధరాత్రి పెద్దపులి ఉన్నట్లు ట్రాకర్ ద్వారా గుర్తించిన అటవీశాఖ అధికారులు వెంటనే అక్కడకు బయలుదేరి వెళ్లారు. కొండను చుట్టుముట్టి పులి కోసం ఘాటర్‌లతో గాలించగా అప్పటికే రోడ్డు దాటి పక్కన ఉన్న కొండల్లోకి వెళ్లిపోయినట్లు పోలవరం అటవీశాఖ అధికారి ఎస్కే వలీ చెప్పారు. ఇక అప్పటి నుంచి పులికి ఉన్న రేడియో కాలర్ ద్వారా ట్రాకర్‌కు వచ్చే సిగ్నళ్లు నిలిచిపోయినట్లు అటవీ శాఖ అధికారి చెప్పారు. ఘాటర్‌లతో పాటు వెటర్నరీ, ప్రత్యేక బృందాలు ఉదయం పోలవరం రేంజ్ కార్యాలయానికి చేరుకుని తర్జన భర్జన పడ్డారు. మధ్యాహ్నం జంగారెడ్డిగూడెం సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య పోలవరం వచ్చి పులిని పట్టుకునేందుకు వచ్చిన బృందాలతో పాటు అటవీ శాఖ సిబ్బందితో సమీక్షించారు. సాయంత్రం వారంతా రెండు బృందాలుగా విడిపోయారు. పి.రెగ్యులేటర్ సమీపంలో పెద్దపులి ఆవు, గేదె దూడను చంపిన ప్రాంతానికి , ఇటుకలకోట వైపు ట్రాకర్‌లు పట్టుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు.

మామిడిగొంది సమీపంలోని 902 కొండ

సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న పీతల చంద్రశేఖర్ సోమవారం సాయంత్రం సస్పెండ్ అయ్యారు. ఇటీవల జరిగిన ఆకస్మిక తనిఖీల్లో రిజిస్ట్రేషన్ అయిన దస్తావేజులు నిబంధనల ప్రకారం కక్షిదారులకు ఇవ్వకపోవడం. అవి వందల సంఖ్యలో పెండింగ్ చూపడం, అనుమతులు లేకుండా సీనియర్ సహాయకుడికి బాధ్యతలు అప్పగించడం వంటి తప్పులను గుర్తించారు. అనధికార వ్యక్తిని కార్యాలయంలోకి అనుమతించడం తదితర అంశాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ జూనియర్ సహాయకులు వెంకటలక్ష్మి, కిశోర్‌లకు షోకాజ్ నోటీసులు, సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవోగా మల్లికార్జునరావు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు ఇన్‌ఛార్జి సీఈవోగా జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావును నియమిస్తూ కలెక్టర్ కె.వెట్రిసెల్వి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న జడ్పీ సీఈవో పి.జగదాంబ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. దాంతో డీపీవోకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 228 చికెన్ స్కిన్‌లెస్ - 257. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నిలిచిన రైలు.. ప్రయాణికుల అవస్థలు

చేబ్రోలు స్టేషన్‌లో తిరుపతి-కాకినాడ ఎక్స్‌ప్రెస్

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: చేబ్రోలు రైల్వే స్టేషన్‌లో తిరుపతి- కాకినాడ(17249) ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం సుమారు మూడు గంటలపాటు నిలిచిపోయింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో గూడ్సు పట్టాలు తప్పడంతో.. పలు రైళ్ల రాకపోకలు ఆగిపోయాయి. తిరుపతి- కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 216ఏ జాతీయ రహదారి పైకి చేరుకొని బస్సులు, ఆటోల్లో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు.

జాతీయ రహదారి పక్కన నిరీక్షిస్తూ..

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). © 8142292071.

రాజమండ్రిలో హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM/ B.Sc. నర్సులు అర్జెంటుగా కావలెను. Contact Cell: 76749 99909/06.

REAL ESTATE

విశాఖపట్నం, మధురవాడ, సింహాచలం, ఆనందపురం, భోగాపురం ఏరియాల్లో ప్లాట్స్ కొనాలన్నా అమ్మాలన్నా సంప్రదించండి © 8790921259.

JOBS

ఏలూరులో ప్రముఖ మెడికల్ షాపునందు వర్క్ చేయుటకు డెలివరీ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 98496 77662.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.55 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం
• భీమవరం • ఉండి

విద్యాగణపతికి పంచామృతాభిషేకాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: సంకట హర చతుర్థి సందర్భంగా గునుపూడిలోని విద్యాగణపతి ఆలయంలో సోమవారం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీగణపతి హోమం, గరిక పూజలు చేశారు. కొత్త బస్ స్టాండ్ వెనుక ఉన్న వరసిద్ధి వినాయక ఆలయంలో అభిషేకాలు, రాత్రి సహస్ర నామ పూజలు చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

4న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: శ్రావణ శుక్రవారం సందర్భంగా గునుపూడి గ్రామ దేవత ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, పోల్లేరమ్మ ఆలయంలో ఈ నెల 4న సామూహికంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ సేవా సంఘం, ధర్మకర్తల మండలి సోమవారం వెల్లడించింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు నిర్వహించే పూజల్లో పాల్గొనే భక్తులు ముందుగా అర్చకుడి వద్ద టోకెన్లు (కార్డులు) పొందాలన్నారు. టోకెన్లు ఉన్నవారికి ఉచితంగా పూజా సామగ్రి అందజేయనున్నట్లు తెలిపారు.

దాతలతో ఆలయ ఛైర్మన్ శివరామరాజు

రాజగోపురానికి రూ.9.60 లక్షల విరాళం

కాళ్లకూరు (కాళ్ల), న్యూస్‌టుడే: కాళ్లకూరు క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా రాజగోపురం, ప్రహరీ నిర్మాణానికి ఒకే గ్రామానికి చెందిన 9 మంది దాతలు రూ. 9.60 లక్షల విరాళం అందించినట్లు దేవస్థానం ఛైర్మన్ అడ్డాల శివరామరాజు సోమవారం తెలిపారు. ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన మంతెన శివరామరాజు రూ.1,51,116, వేణుగోపాల రాజు, వెంకట సత్యసూర్య నారాయణరాజు, వెంకటసాయి ప్రసాద్ సత్యనారాయణరాజు, వెంకట సుబ్బరాజు, ఈశ్వర నాగరాజు, భూపతిరాజు పెద్దిరాజు, దాట్ల శ్రీనివాసు రాజు, ముదునూరి వెంకటరాజు రూ. 1,01,116 చొప్పున మొత్తం రూ. 9,60,044 నగదును పాలక మండలి సమక్షంలో అందజేసినట్లు ఛైర్మన్ వెల్లడించారు.

2న పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 2న భీమవరం నియోజకవర్గ పరిధిలో వేడుకలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తెలిపారు. విస్సాకోడేరు వంతెన నుంచి ఉండిరోడ్డులోని మల్టీప్లెక్స్ వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహిస్తామన్నారు.

ప్రతిభావంతులకు చేయూత

గునుపూడి, న్యూస్‌టుడే: మానవతా సంస్థ భీమవరం శాఖ నెలవారీ సమావేశంలో భాగంగా సోమవారం ముగ్గురు ట్రిపుల్ ఐటీ విద్యార్థినులకు రూ. 30 వేల ఆర్థిక సాయం అందించారు. ఆర్యవైశ్య వర్తక సంఘం భవనంలో జరిగిన సమావేశంలో సంస్థ ఛైర్మన్ బుద్ధరాజు వెంకటపతిరాజు, కో-ఛైర్మన్ కారుమూరి నరసింహమూర్తిబాబు వారికి నగదు అందజేసి మాట్లాడారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమవంతుగా ఫీజు నిమిత్తం నగదు అందించామన్నారు.

ఆర్టీసీ ఇన్‌ఛార్జి డీఎంగా సురేశ్

చినఅమిరం (భీమవరం అర్బన్), న్యూస్‌టుడే: భీమవరం ఆర్టీసీ డిపో సహాయ మేనేజర్ సురేశ్ ఇన్‌ఛార్జి డీఎంగా నియమితులయ్యారు. ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కుప్పనపూడి (ఆకివీడు), న్యూస్‌టుడే: కుప్పనపూడి గ్రామంలోని తాళ్లకోడు ఉప కేంద్రం పరిధిలో కొత్త లైన్ల ఏర్పాటు నిమిత్తం మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు. తాళ్లకోడు కాలనీ, తూర్పు ఫీడర్ లైన్లకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నిర్వహణ తడబడి.. స్వచ్ఛత కొరవడి

దుస్థితిలో తాగు నీటి పథకాలు

భీమవరం గ్రామీణ, వీరవాసరం, న్యూస్‌టుడే: ప్రతి పల్లెకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామనే పాలకుల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. కొన్నేళ్లుగా చాలా గ్రామాల్లో పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన జలాలు సరఫరా చేయలేకపోతున్నారు. రక్షిత నీటి పథకాలు, ఫిల్టర్‌బెడ్ల నిర్వహణ తూతూమంత్రంగా చేస్తున్నారు. పంపుహౌస్‌లు దారుణంగా తయారయ్యాయి. ఏటా రూ. లక్షలు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు లెక్కలు చూపుతున్నా.. క్షేత్ర స్థాయిలో ప్రజలకు శుద్ధి జలాలు అందడం లేదు. తాగునీటి కోసం ప్రైవేటు ట్యాంకర్లు, ఆర్వో ప్లాంట్లను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో మైక్రోఫిల్టర్‌బెడ్లు ఏర్పాటు చేసినా చాలా చోట్ల ఇప్పటికీ వాటి ఊసేలేదు.

- భీమవరం మండలం గూట్లపాడు పంచాయతీలో రక్షిత మంచి నీటి పథకం పంపు హౌస్ దుస్థితి ఇది. కనీస నిర్వహణ లేకపోవడమే దీనికి కారణం. దీంతో పాటు తాగునీటి ట్యాంకును శుభ్రం చేసి చాలా నెలలైందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఏడాది వేసవిలో గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జలాలు పుష్కలంగా ఉన్న శుద్ధి ప్రక్రియలో నిర్లక్ష్యం కారణంగా స్థానికులకు ఏడాది పొడవునా ఇక్కట్లు తప్పడం లేదు.
- భీమవరం మండలంలో గూట్లపాడు, కొత్తపూసలమూరు, ఎల్‌వీఎన్ పురం, గొల్లవానితిప్ప, తోకతిప్ప, లోసరి, నాగిడిపాలెం తదితర గ్రామాల్లో కుళాయిల ద్వారా సరఫరా అయ్యే నీరు తాగేందుకు వినియోగించే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు.
- వీరవాసరం మండలంలో బొబ్బనపల్లి, రాయకుదురు, మత్స్యపురిపాలెం, బాలేపల్లి, తోలేరు, పెర్కిపాలెంలో సమస్య తీవ్రంగా ఉంది. కొన్ని గ్రామాల్లో ప్రజలు తాగునీటిని డబ్బా రూ. 20కు కొనుగోలు చేసుకుని తాగుతున్నారు. పంచాయతీ కుళాయిల ద్వారా వచ్చే నీటిని ఇంటి అవసరాలకు వినియోగించుకుంటున్నారు.

పరిష్కారానికి చర్యలు.. తాగునీటి శుద్ధి ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తామని, క్షేత్ర పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శ్యామ్ తెలిపారు.

నియోజకవర్గంలో మండలాలు 2 (భీమవరం, వీరవాసరం)
పంచాయతీలు 48
తాగునీటి సమస్యలు ఉన్నవి 24

కూటమి పాలనలో అభివృద్ధి

వీరవాసరం, న్యూస్‌టుడే: కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని తెదేపా భీమవరం నియోజకవర్గ కన్వీనర్ తోట సీతారామలక్ష్మి అన్నారు. వీరవాసరం క్లస్టర్- 2లో సోమవారం నిర్వహించిన ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే అర్హులైన నిరుపేదలు, వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులకు పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాసరావు, కార్యదర్శి వీరవల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు ఆదిరెడ్డి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న సీతారామలక్ష్మి, నాయకులు

కార్మికులపై చిన్నచూపు తగదు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికులపై పాలకులకు చిన్నచూపు తగదని ఏపీ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.ఆంజనేయులు అన్నారు. సోమవారం పాలకోడేరు పంచాయతీకి వచ్చిన ఆయన స్థానిక కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉండి పంచాయతీకి చెందిన కార్మికులు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. ఒక్క పూట కూడా సెలవు ఇవ్వకుండా పనులు చేయించుకుంటున్నారని, పంచాయతీ కార్యదర్శి వైఖరి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జీతం అడగకూడదని.. ఇచ్చినప్పుడే తీసుకోవాలని చెబుతున్నారని వాపోయారు. పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ కొందరు అధికారుల తీరుతో పంచాయతీ కార్మికులు కనీస హక్కులు పొందలేకపోతున్నారన్నారు. అనంతరం డీఆర్వో గ్లోరియాను కలిసి వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

అవస్థల చెంత.. వారపు సంత

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరంలో వారపు సంత మార్కెట్ ప్రాంగణం నిర్వహణ లేక అధ్వానంగా మారింది. మార్కెట్‌లోకి వెళ్లే మార్గంలో తరచూ వాన నీరు నిలిచిపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ రూ. 30 లక్షలతో షెడ్లు నిర్మించగా.. వాటిలో దుకాణాలు ఏర్పాటు చేసేందుకు వ్యాపారులు సుముఖత వ్యక్తం చేయడంలేదు. ఆ ప్రాంగణంలో వాననీరు నిలిచిపోకుండా, దుకాణాలను షెడ్లలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ అభివృద్ధి అధికారి కె. లక్ష్మి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	గునుపూడి: 80085 74474
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

గునుపూడి, న్యూస్‌టుడే: ? మెంటేవారితోట ప్రాంతంలో పలు వీధుల్లో మురుగు సమస్యతో దోమల బెడద పెరిగిపోయింది. **- సత్యనారాయణ**

✔ దోమల నివారణ మందులు పిచికారీ చేయిస్తాం. **- సోమశేఖర్, పారిశుద్ధ్య అధికారి**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడులో ప్రధాన రహదారి అంచుల వెంబడి పలు చోట్ల వాన నీరు నిలిచిపోయింది. వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. **-ఎన్.వెంకటస్వామి**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- సాకేత్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? తుమ్మలగుంట పాలెంలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- సత్యనారాయణ, గొల్లలకోడేరు**

✔ ఆ ప్రాంతంలో మరమ్మతులు చేయిస్తాం. **- భవాని, పంచాయతీ కార్యదర్శి**

ఉండి, న్యూస్‌టుడే : ? ఎస్సీ, బీసీ కాలనీల్లోని పల్లపు ప్రాంతాల్లో మురుగు పారుదల వ్యవస్థ సక్రమంగా లేదు. వర్షం కురిస్తే నీరు నిలిచిపోతోంది. **- వెంకటేశ్వరరావు, ఎన్నార్పీఅగ్రహారం**

✔ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాస్, పంచాయతీ ప్రత్యేకాధికారి**

వ్యర్థాల తొలగింపు

గునుపూడి, న్యూస్‌టుడే: గునుపూడిలో సోమేశ్వరాలయం నుంచి ఆదిలక్ష్మి ఆలయానికి వెళ్లే మార్గంలో చంద్ర పుష్కరణి ప్రహరీ పక్కన వ్యర్థాలు పేరుకుపోయిన తీరుపై ఆగస్టు 29న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పురపాలక ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి కె.సూర్యనారాయణరాజు స్పందించారు. ఆ ప్రాంతంలో సోమవారం పారిశుద్ధ్య పనులు చేయించారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వృత్తిలో అంకితభావంతో పని చేసినవారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా ప్రజా రవాణాధికారి గిరిధర్‌కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధికారులు, జిల్లా కార్యాలయ ఉద్యోగులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ★ సహాయ పౌరసంబంధాల అధికారి కేటీఎంకేఎన్ సత్యనారాయణరాజు సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఆ శాఖ ఏడీ మోహన్‌రాజు ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించారు.

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల గ్రామంలోని సోమేశ్వరస్వామి ఆలయ ఈవో వేగేశ్న ఆంజనేయరాజు ఉద్యోగ విరమణ సభను సోమవారం నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని ఆంజనేయరాజు దంపతులను ఘనంగా సత్కరించారు.

గొల్లలకోడేరు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: పోలీసుశాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన అధికారులను గొల్లలకోడేరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సోమవారం సన్మానించారు. సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎం.సోమరాజు, ఎన్.వి.త్రిమూర్తులు, కె.శ్రీనివాసరావు, టి.చిట్టిబాబు, స్పెషల్ బ్రాంచి హెడ్‌కానిస్టేబుల్ ఎం.కిశోర్‌బాబు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుళ్లు జి.యేసురత్నం, ఎస్కే అక్బర్ అలీ, హోంగార్డు పి.వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఉన్నారు.

13 మంది బైండోవర్

కాళ్ల, న్యూస్‌టుడే: అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న 13 మంది ట్రాన్స్‌జెండర్లను పోలీసులు సోమవారం తహసీల్దారు ఎదుట బైండోవర్ చేశారు. కాళ్ల మండలం పెదఅమిరం పరిధి ఉండి రోడ్డులో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గణేశ్‌కుమార్ తెలిపారు.

ఆటల్లో మేటి.. సత్తాచాటి

రెండు పాఠశాలలకు అవార్డులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: క్రీడల్లో ప్రతిభ చాటిన శృంగవృక్షం, గొరగనమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలు ఈ ఏడాది కూడా స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులు అందుకున్నాయి. ఈ ఏడాది జిల్లాలో అయిదు పాఠశాలలను ఎంపిక చేయగా వరుసగా రెండోసారి మండలంలోని రెండు పాఠశాలల బృందాలు అవార్డులు అందుకున్నాయి. కలెక్టర్ సీహెచ్ నాగరాణి, డీఎస్‌ఈవో అనిల్‌కుమార్‌ల నుంచి ప్రధానోపాధ్యాయులు, పీడీలు అవార్డులు అందుకున్నారు.

నాలుగు సార్లు... గొరగనమూడి పాఠశాల విద్యార్థులు హ్యాండ్‌బాల్, త్రోబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాల్లో జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ఈ ఏడాది 4వ స్థానంలో నిలిచి అవార్డును దక్కించుకున్నారు. 2023, 2024 సంవత్సరాల్లో ప్రథమ స్థానం, 2025లో నాలుగో స్థానంలో నిలిచారు. ఇప్పుడు నాలుగోసారి అవార్డు దక్కించుకున్నారు.

రెండవ స్థానంలో... శృంగవృక్షం పాఠశాల విద్యార్థులు ఈ ఏడాది హాకీ, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటారు. పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు సైతం ఎంపికయ్యారు. దీంతో జిల్లాలో రెండో స్థానం సాధించి అవార్డును కైవసం చేసుకున్నారు. 2024లో ద్వితీయ స్థానం, 2025లో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డులు అందుకున్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రత్యేక శిక్షణ, సదుపాయాలు కల్పించాలని భాజపా జనతా వారధి జిల్లా కన్వీనర్ తోట గంగరాజు కోరారు. ఈ మేరకు డీఎస్‌ఈవో అనిల్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా విధానం 2024-29ను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలన్నారు. ఆధునిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి క్రీడాభివృద్ధికి కార్యాచరణ అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై ఆరోపణలు వచ్చినందున సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలన్నారు.

చినుకుపడితే చిత్తడే..!

బొండాడ (కాళ్ల), న్యూస్‌టుడే: ఇటీవల వర్షాలకు కాళ్ల మండలం బొండాడలో పెదపేటకు వెళ్లే రహదారి అధ్వానంగా మారి కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా మారిపోయింది. కొద్దిపాటి వర్షం కురిసినా ఇక్కడి మార్గాలు బురదగా మారి ఇళ్ల నుంచి బయటకు రాలేని దుస్థితి ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. డ్రెయిన్లలో మురుగు రహదారిపైకి చేరి రోజుల తరబడి నిలిచిపోవడంతో దుర్వాసన వస్తోందని చెబుతున్నారు.

సామాన్యులపై ధరల భారం

వీరవాసరం, న్యూస్‌టుడే: పెరిగిన నిత్యావసర సరకుల ధరలు సామాన్యులకు భారంగా మారాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ పేర్కొన్నారు. ధరల పెరుగుదలను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో వీరవాసరం తూర్పుచెరువు కూడలి వద్ద సోమవారం ప్రదర్శన నిర్వహించారు. గోపాలన్ మాట్లాడుతూ నెల రోజులుగా వివిధ సరకుల ధరలు పెరుగుతున్నా.. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

చెరువు ప్రక్షాళన

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలోని కృష్ణమ్మ చెరువులో తామరాకులు, వ్యర్థాలు పేరుకుపోయిన తీరుపై ఆగస్టు 29న 'చూస్తే గుండె చెరువే' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ స్పందించారు. సోమవారం కూలీలతో చెరువులో, గట్లపై వ్యర్థాల తొలగింపు పనులు చేయించారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

చినఅమిరం (భీమవరం అర్బన్), న్యూస్‌టుడే: విద్యార్థులు శ్రద్ధగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని వక్తలు పేర్కొన్నారు. విద్యాదాత గొట్టుముక్కల మురళీకృష్ణంరాజు సహకారంతో చినఅమిరం ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతుల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ. 50 వేల విలువైన నగదు పురస్కారాలను సోమవారం అందజేశారు. గొట్టుముక్కల శివరాజు, ప్రధానోపాధ్యాయిని అనురాధ తదితరులు పాల్గొన్నారు.

దుకాణ సముదాయాల్లో తనిఖీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని దుకాణ సముదాయాలు, మాల్స్‌లో ఆహార భద్రత అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఐపీఎంఎం డైరెక్టర్ ఆదేశాల మేరకు పలు కంపెనీలకు చెందిన ఇంగువను విక్రయించవద్దని నిర్వాహకులకు సూచించారు. సహాయ ఫుడ్ కంట్రోలర్ ఎ.ఎస్.ఆర్. రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారులు కె.వి.శ్రీధర్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్ పాల్గొన్నారు.

వేధింపుల అధికారిపై చర్యలకు వినతి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలను వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న ఉమ్మడి జిల్లాల డీసీఎంను విధుల నుంచి తొలగించాలని ఆశా వర్కర్ల సంఘం(సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిరిబేగం, లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అతడిపై ఈ ఏడాది మే 25న భీమవరం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు కాగా.. పలుకుబడి ఉపయోగించి స్టేషన్‌బెయిల్‌పై బయటకు వచ్చినట్లు పేర్కొన్నారు.

మొర పెట్టుకుంటున్నా.. పట్టించుకోరా!

అధికారుల తీరుపై పాలక మండలి సభ్యుల అసహనం

ఆకివీడు, న్యూస్‌టుడే: మా వార్డుల్లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని.. పాలక మండలి సమావేశాల్లో మొర పెట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేశారు. ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయంలో పాలకమండలి అత్యవసర సమావేశం ఛైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం జరిగింది. కొత్తగా నియమించిన పారిశుద్ధ్య కార్మికురాలు విధులకు రాకున్నా హాజరు వేస్తున్నారంటూ వైకాపా కౌన్సిలర్ నిమ్మల నాగు ఆరోపించారు. పట్టణంలో తాగునీటి, వీధి దీపాల సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. కమిషనర్ కృష్ణమోహన్ సమాధానం ఇస్తూ పారిశుద్ధ్య కార్మికురాలికి నియామక పత్రం ఇవ్వలేదన్నారు. దీనిపై పూర్తి వివరాలు తెలుసుకుంటామని చెప్పారు. వార్డుల్లో సమస్యలు వివరించినా పరిష్కారానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ తెదేపా, జనసేన కౌన్సిలర్లు కూడా అసహనం వ్యక్తం చేసి సమావేశం జరుగుతుండగానే బయటకు వెళ్లిపోయారు. అనంతరం అజెండాలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.

తాగునీటి సమస్యపై ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ నాగు

లోపాలు సరిచేసేందుకు తీర్మానం

ఆకివీడు, న్యూస్‌టుడే: గతంలో చేపట్టిన సర్వేల్లో, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో వివరాలు తప్పుగా నమోదు కావడంతో కొందరు సంక్షేమ పథకాల లబ్ధి కోల్పోతున్నారు. ఈ అంశంపై 'సర్వేల్లో తప్పులు..పథకాలు అందక తిప్పలు' శీర్షికతో సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ తరహా లోపాలను గుర్తించి సరిచేయించాలని నిర్ణయించారు. ఈ అంశాన్ని పాలకమండలి అత్యవసర సమావేశం అజెండాలో చేర్చి తీర్మానం చేసినట్లు కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు.

అధికారులు లేకుండా సమావేశాలెందుకు?

నిలదీసిన ఎంపీటీసీ సభ్యులు

ఆకివీడు, న్యూస్‌టుడే: మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడంపై పలువురు ఎంపీటీసీ సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఆకివీడు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోని సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఎంపీటీసీ సభ్యులు కోపల్లె హనుమాన్, పి. సూర్యనారాయణరాజు, ఎం. నాగవెంకటలక్ష్మీ సత్యవతి తదితరులు రహదారులు, తాగునీటి సమస్యలను వివరించారు. కొన్ని శాఖల అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విధులకు వెళ్లారని, ఆయా సమస్యలను వారికి తెలియజేస్తామని ఎంపీడీవో బాబూరావు పేర్కొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి: ఐజీ

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు విధి నిర్వహణలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులతో సోమవారం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1300 మంది సిబ్బందితో ముఖ్యమంత్రికి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. కేటాయించిన పరిధుల్లో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు. రోప్ పార్టీలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్, చెక్‌పోస్టుల నిర్వహణలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఐజీ దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నందున ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సూచించారు.

మాట్లాడుతున్న అశోక్‌కుమార్, పక్కన ఎస్పీ తదితరులు

ఇ.సి. పాస్‌పోర్టు పోయినది

ది. 25-08-2026వ తేదీన నా యొక్క ఇ.సి. పాస్‌పోర్టు నెం. ఎక్స్ 0548967 పెదకాపవరం నుండి ఆకివీడు సెంటర్‌కు మోటర్‌సైకిల్‌పై వెళ్ళుచుండగా దారిలో నా యొక్క ఒరిజినల్ ఇ.సి. పాస్‌పోర్టు ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయవలసినదిగా యావన్మందిని కోరడమైనది.

ఇట్లు ఉన్నమట్ల మరియమ్మ, భర్త: శాంతారావు
పెదకాపవరం - 534235, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఫోన్: 9705397081

ఆకివీడుకు వరం.. అమృత్ 2.0

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు 'అమృత్-2.0'లో రూ. 75 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించేందుకు స్థానిక వారంతపు సంత వద్ద స్థలాన్ని కేటాయించారు. అక్కడ ఉన్న పాత షెడ్లను సోమవారం తొలగించి స్థలాన్ని యంత్రంతో చదును చేయించారు. ఈ పనులను పబ్లిక్ హెల్త్ ఏఈ సురేశ్ పర్యవేక్షించారు. నీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు త్వరలో శంకుస్థాపన చేస్తారని అధికారులు తెలిపారు.

సమకూరనున్న వనరులు.. అమృత్-2.0 పథకంలో భాగంగా ఆకివీడు పట్టణంలో 8.5 ఎంఎల్‌డీ సామర్థ్యం ఉన్న నీటి శుద్ధి కేంద్రం నిర్మించనున్నారు. 500 కేఎల్ సామర్థ్యం ఉండే నాలుగు ట్యాంకులు, అన్ని వార్డుల పరిధిలో 26 కిలోమీటర్ల మేర పైప్ లైన్ల పునరుద్ధరణ పనులు చేయనున్నారు. ఈ పథకానికి కాటన్ బ్యారేజీ నుంచి ప్రత్యేక పైపు లైను ద్వారా నేరుగా గోదావరి జలాలు సరఫరా అవుతాయని పబ్లిక్ హెల్త్ డీఈ ఆర్. విజయ్ తెలిపారు.

యంత్రంతో స్థలం చదును పనులు

అదుపుతప్పితే ప్రమాదమే

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలో విస్సాకోడేరు వంతెన నుంచి చినరంగనిపాలెం మీదుగా గునుపూడి వెళ్లే ప్రధాన రహదారిలో పలు చోట్ల భారీ గుంతలు ఏర్పడ్డాయి. వాటిలో వాననీరు చేరడంతో లోతు తెలియక వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పంచారామ క్షేత్రానికి భక్తులు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తారు. అధికారులు పరిశీలించి మరమ్మతులు చేయించాలని వాహనదారులు, భక్తులు కోరుతున్నారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

స్టార్టప్‌లకు పెట్టుబడే కీలకం

మాట్లాడుతున్న నారాయణరావు

పాలకొల్లు, న్యూస్‌టుడే: యువత మొదలుపెట్టే ప్రారంభ దశ స్టార్టప్‌లకు పెట్టుబడి ఎంతో కీలకమని తణుకు ఎస్.సి.ఐ.ఎం. ప్రభుత్వ కళాశాల కామర్స్ అధ్యాపకుడు ఐ.వి.నారాయణరావు అన్నారు. ప్రారంభ దశ-పారిశ్రామికవేత్తల అవకాశాలు అనే అంశంపై ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా మాట్లాడారు. స్పష్టమైన వ్యాపార నమూనా, మార్కెట్‌పై అవగాహన, ఆర్థిక ప్రణాళికతో పాటు సమర్థవంతమైన బృందం ఉంటేనే వ్యాపార ఆలోచనలు స్టార్టప్‌గా మారడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ కె.రత్నమాణిక్యం, అధ్యాపకులు టి.కృష్ణ, బి.వెంకటస్వామి, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

రామేశ్వరస్వామికి విశేష అభిషేకాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: నత్తారామేశ్వరంలోని రామేశ్వరస్వామికి సోమవారం సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రామేశ్వరపు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం స్వామిని విశేషంగా అలంకరించారు.

క్షీరారామంలో లక్ష్మీగణపతి హోమం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకుని మండపంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు అలంకరణలు చేసి విశేష పూజలు జరిపించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ? పొలమూరు ఎస్సీ వసతిగృహానికి సమీపంలో డ్రెయిన్‌కు చేర్చి చెత్తాచెదారం వేయడంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారుతోంది. - **శ్రీను, స్థానికుడు**

✔ చర్యలు తీసుకుంటాం. - **గనిరాజు, పంచాయతీ కార్యదర్శి**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం భగ్గేశ్వరం అంబేడ్కర్ కాలనీలో విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుపోవడంతో సరఫరాకు అంతరాయం కలుగుతోంది. - **యశ్వంత్, స్థానికుడు**

✔ పాదులు తొలగిస్తాం. - **ఎల్.శ్రీనివాసరావు, విద్యుత్తు ఏఈ**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలో టీటీడీ కల్యాణ మండపం సమీపంలో రహదారిపై వేస్తున్న చెత్త తొలగించడం లేదు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వస్తోంది. - **బి.చంద్రరావు, నరసాపురం**

✔ చెత్త తొలగించేందుకు చర్యలు చేపడతాం. - **సత్యనారాయణ, పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ముప్పు ఉన్నా.. పట్టించుకోరన్నా..

రహదారుల వెంబడి ప్రమాదకరంగా చెట్లు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే రహదారుల వెంబడి వివిధ రకాల వృక్షాలు ఒరిగి, ఎండిపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. రహదారులను చేర్చి ఉన్న ఈ చెట్లు ఆర్అండ్‌బీ శాఖ పరిధిలోనూ పంచాయతీ ఆధీనంలో, రైతు వారీగా కొబ్బరి, వేప, గన్నేరు, ఇతర చెట్లు ఉన్నాయి. వీటిని తొలగించే దిశగా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పాదచారులు, వాహన చోదకులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు.

మల్లిపూడి ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా చెరువు గట్టు గోడకు చేర్చి ఉన్న కొబ్బరి చెట్టు అందర్నీ ఆందోళన కలిగిస్తోంది. అత్యంత పొడవుగా ఉన్న ఈ చెట్టు కింద భాగం పూర్తిగా బలహీన పడింది. సమీపంలోనే అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సచివాలయం ఉండటంతో ఈ చెట్టుకు చేర్చి ఉన్న సీసీ రహదారిపైనే ఎక్కువగా రాకపోకలు సాగిస్తారు. దీంతో ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని అంతా భయపడుతున్నారు.

మల్లిపూడిలో పడేలా కొబ్బరి చెట్టు

చిన్నపాటి గాలులకూ.. ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల పరిధిలోని అత్యధిక గ్రామాల్లో ప్రధాన రహదారులపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. గాలులు వీచిన సందర్భంలోనే కాదు సాధారణ సమయంలో సైతం రహదారుల పక్కనున్న చెట్లు కుప్పకూలుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లోని చెట్లు మొండిబారి చిన్నపాటి గాలులకూ ఊగుతున్నాయి.

➤ పెనుమంట్ర మండలం మాముడూరులో బొక్కావారిపాలెం ప్రాంతానికి సమీపంలో, చెన్నాడచెర్వు రోడ్డు కొబ్బరి చెట్లు స్థానికులకు ఆందోళన కలిగిస్తున్నాయి.

➤ వెలగలేరు-కొయ్యేటిపాడు రోడ్డులో సత్యవరం గ్రామ ప్రధాన రహదారిపై అతి పొడవైన కొబ్బరి చెట్లు అటుగా వెళ్లే వారిని భయ పెడుతున్నాయి.

➤ పాలకొల్లు-భీమవరం ఎన్‌హెచ్ దారిలోనూ, ఆచంట, పోడూరు, పాలకొల్లు, నరసాపురం, మొగల్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారుల వెంబడి ఉన్న కొబ్బరి, ఇతర చెట్లు ప్రజల ప్రాణాల మీదకు తెచ్చేలా మారాయి.

సుమారు 13 ఏళ్ల నాడు.. ఆచంటలో సుమారు 13 ఏళ్ల నాడు మొండుబారిన కొబ్బరి చెట్టు కూలి ఓ వ్యక్తి మృతి చెందారు. ప్రధాన రహదారికి చేర్చి మొండి బారిన ఆ చెట్టు కూలి ఆ సమయంలో అటుగా వస్తున్న ఉపాధ్యాయుడిపై పడింది. చెట్టు కూలిన సందర్భంలో ఎటువంటి గాలులు సైతం లేకపోవడం గమనార్హం.

నాలుగేళ్ల కిందట.. నాలుగేళ్ల నాడు సైకిల్‌పై వస్తున్న ములపర్రు శివారు పితానివారిపాలేనికి చెందిన గుత్తుల శ్రీనివాసరావుపై కొబ్బరి చెట్టు పడగా.. ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అదే రోజు నెగ్గిపూడి పరిధి వనంపల్లిలో పెంకిటిల్లుపై చెట్టు కూలింది. ఆ ఇంట్లో ఎవరూ ఉండకపోవడంతో ప్రమాదం తప్పింది. బలహీన పడిన చెట్లు విద్యుత్తు తీగలపై పడుతుండటంతో సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సీఎం పర్యటన సందర్భంగా అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. మొగల్తూరు నుంచి సీతారాంపురం, రుస్తుంబాద గ్రామాల మీదుగా సీఎం నరసాపురం పట్టణానికి ప్రదర్శనగా వెళ్లనున్న నేపథ్యంలో ఆ దారంతా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. రహదారిని ఆనుకుని ఉన్న చెత్తాచెదారం, కాలువ గట్టు వెంబడి పేరుకుపోయిన ఇసుక దిబ్బలను తొలగిస్తున్నారు.

తెదేపా ఇంటింటా ప్రచారం

వాసవీ పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: యువత రాష్ట్ర భవిష్యత్తు నిర్దేశకులని, నిరంతరం శ్రమిస్తూ ఉన్నత మార్గాలను ఎంచుకుని ముందుకు సాగాలని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి చంటి అన్నారు. ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో భాగంగా సోమవారం వడలిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తూ.. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి గణపతినీడి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుమదం విద్యార్థి సత్తా

పోడూరు, న్యూస్‌టుడే: అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పోడూరు మండలం పెనుమదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.హేమ మణికుమార్ పాల్గొని ప్రతిభ చాటారు. జావెలిన్‌త్రోలో రాష్ట్ర స్థాయి సత్తా చాటిన హేమమణికుమార్‌ను హెచ్ఎం కె.రామమోహనరావు, పీడీ కిరణ్‌కుమార్, సహోపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

విద్యుత్తు కోతలతో ఇక్కట్లు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మండల పరిధిలో సోమవారం అప్రకటిత విద్యుత్తు కోతలతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. ప్రతి అరగంటకొకసారి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తరచూ నిలిచిపోవడంతో విద్యుత్తు ఉపకరణాలపై ప్రభావం పడుతోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు చేరువలో ఆరోగ్య సేవలు: పితాని

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ

పోడూరు, న్యూస్‌టుడే: ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం గుమ్మలూరులో రూ.1.93కోట్లతో నిర్మించనున్న పేరిచర్ల సూర్యనారాయణరాజు- సావిత్రమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. పితాని మాట్లాడుతూ.. పీహెచ్‌సీ భవన నిర్మాణానికి పేరిచర్ల సూర్యనారాయణరాజు సుమారు రూ.1.50కోట్ల విలువైన 0.50సెంట్ల భూమిని ప్రభుత్వానికి విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇక్కడ పీహెచ్‌సీ నిర్మాణంతో పది గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయన్నారు. అనంతరం సమగ్ర మంచినీటి పథకం వద్ద నూతనంగా నిర్మించిన మైక్రో ఫిల్టర్ బెడ్స్‌లను ప్రారంభించారు. రావిగొప్పులో నూతనంగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకం పనులను ప్రారంభించి మాట్లాడారు. గుమ్మలూరు, మినిమించిలిపాడులో ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు రుద్రరాజు రమేష్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, గ్రామ మాజీ సర్పంచి కుక్కల దుర్గారావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు దొంగ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

కనీస సదుపాయాలు కల్పించండి

వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

వాసవీ పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: పేదల కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సోమవారం సీపీఎం నాయకులతో కలిసి లబ్ధిదారులు పెనుగొండ పంచాయతీ వద్ద ఆందోళన చేపట్టి జూనియర్ అసిస్టెంట్ భార్గవ నాయుడుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా మాట్లాడుతూ.. వాసవీ పెనుగొండ పంచాయతీ పరిధి మునమర్రు రోడ్డు కాలనీలో రహదారి లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టనట్టు వ్యవహరించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ముత్యాల రేవతి, పడాల సాయికుమారి, మండ భవాని, పెనమరెడ్డి భవాని తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి: ఐజీ

మాట్లాడుతున్న అశోక్‌కుమార్, పక్కన ఎస్పీ తదితరులు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు విధి నిర్వహణలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులతో సోమవారం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1300 మంది సిబ్బందితో ముఖ్యమంత్రికి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. కేటాయించిన పరిధుల్లో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు. రోప్ పార్టీలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్, చెక్ పోస్టుల నిర్వహణలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఐజీ దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నందున ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సూచించారు.

లోడు లారీ బోల్తా

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం అడవిపాలెం పరిధి గగ్గిపర్రు ప్రధాన రహదారిలో లోడు లారీ సోమవారం ఉదయం బోల్తా కొట్టింది. నీళ్ల సీసాల లోడుతో వచ్చిన లారీ వెనక్కు తిరగడానికి చేసిన ప్రయత్నంలో అదుపుతప్పి గగ్గిపర్రు వంతెన దగ్గర పంట కాలువలోకి బోల్తా పడిందని స్థానికులు చెబుతున్నారు. ఘటన జరిగిన సమయంలో డ్రైవర్ ఒక్కరే లారీలో ఉండటంతో ప్రాణహాని తప్పిందన్నారు. చోదకుడికి స్వల్ప గాయాలు అయినట్లు వారు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడికి సత్కారం

మొగల్తూరు, న్యూస్‌టుడే: కాళీపట్నం ఓరియంటల్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రాజేశ్వర్‌కు ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ దంపతులకు సత్కారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కవురు సావిత్రి ఆదినారాయణ, జోగి పండు, ఎస్ఎంసీ ఛైర్మన్, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీకి వితరణ

వాసవీ పెనుగొండ, గ్రామీణ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండ సీహెచ్‌సీలో వైద్యురాలు ధన్య పుట్టిన రోజు సందర్భంగా సోమవారం 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రానికి (సీహెచ్‌సీ) 50 బెడ్ షీట్లను అందజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటిని అందించినట్లు ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఆసుపత్రికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.

మలుపుల్లో గోతులు.. ఆదమరిస్తే ప్రమాదం

ఇలపర్రు నుంచి రామన్నపాలెం వెళ్లే ప్రధాన రహదారి పాడై ప్రమాదకరంగా మారింది. పలు చోట్ల గోతులు ఏర్పడగా, ముఖ్యంగా మలుపుల వద్ద పెద్ద గుంతలు పడ్డాయి. దీంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గోతులు సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, వాసవీ పెనుగొండ గ్రామీణ**

చుట్టూ తుప్పలు.. మహిళలకు తిప్పలు

కొప్పర్రులోని గ్రామ మహిళా సమాఖ్య భవనం చుట్టూ తుప్పలు పెరిగి అపరిశుభ్ర వాతావరణంలో దర్శనమిస్తోంది. గ్రామ సమావేశాలు నిర్వహించుకునేందుకు డ్వాక్రా సంఘాల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. భవనం చుట్టూ తుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. - **న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**

నగదు, బంగారం అపహరణ

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట వేమవరంలోని ఇళ్ల దుర్గాదేవి ఇంట్లో చోరీ జరిగింది. ఎవరూ లేని సమయంలో దుండగులు చోరీ చేశారు. దీనిపై ఆమె సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రూ.లక్ష నగదు, రెండు కాసుల బంగారం చోరీకి గురైనట్లు బాధితురాలు తెలిపారు. దీనిపై ఆచంట పోలీసులను సంప్రదించగా.. విచారణ చేస్తున్నామన్నారు.

హామీలు అమలు చేయాలి: సీపీఎం

నిరసన తెలుపుతున్న నాయకులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం నియోజకవర్గంలో ఏళ్లుగా హామీలుగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీపీఎం నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో హామీలిచ్చిన పనులు పూర్తిచేయాలని స్థానిక అంబేడ్కర్ సెంటర్లో సోమవారం నిరసన తెలిపారు. వశిష్ఠ వారధి, ఫిషింగ్ హార్బర్, ఆక్వా విశ్వవిద్యాలయం, నర్సింగ్ కళాశాల, డంపింగ్ యార్డు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. నాయకులు ముచ్చర్ల త్రిమూర్తులు, కవురు పెద్దిరాజు, జల్లి రామ్మోహనరావు, పొగాకు నారాయణరావు, మల్లుగుంట నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు చేయూత

ఆచంట, వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న పేదలు, అనారోగ్య బాధితులకు అండగా కారుణ్య ట్రస్ట్ సేవలు అందిస్తోందని ట్రస్ట్ అధినేత తుంగ నాగేశ్వరరావు అన్నారు. ఇందులో భాగంగా ఇద్దరు అనారోగ్య, ప్రమాద బాధితులకు ట్రస్ట్ తరఫున చెరో రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆచంట మండలం వేమవరం గ్రామం ఇసుకగురువుకు చెందిన గుబ్బల శ్రీనివాసరావు, తూర్పుగోదావరి జిల్లా శివకోడు గ్రామానికి చెందిన చిట్టూరి చిన్న నాగేంద్రకుమార్ అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిసి సాయం చేశానన్నారు.

పదేళ్లుగా సేవా కార్యక్రమాలు

చీరలు, బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఆచంట, వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆచంట నియోజకవర్గంలో జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మూడో రోజు సోమవారం వల్లూరులో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2న పవన్‌కల్యాణ్ జన్మదినం పురస్కరించుకుని పదేళ్లుగా ఆచంట నియోజకవర్గంలో అయిదు రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వేడుకలు జరుపుతున్నామన్నారు. మండేల శ్రీను, సొసైటీ అధ్యక్షుడు తోట ఆదినారాయణ, ఏడిద కృష్ణ ఆర్థిక సహాయంతో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, బియ్యం, నిత్యావసర సరకులు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపవరపు రామకృష్ణ, పంపన శ్రీనివాస్, తోట సాయిబాబా, చిటికన సుబ్బారావు, తాళం నాగేశ్వరరావు, ములకి రాజు, దివి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పాములకు ఆవాసం

మల్లవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అపరిశుభ్రత చెంత దర్శనమిస్తోంది. పాఠశాల ప్రాంగణం అంతా గడ్డి పెరిగింది. పాఠశాల మరుగుదొడ్ల చెంత దట్టంగా మొక్కలు, గడ్డి పెరిగిపోయాయి. దీంతో పాములు, విష పురుగులు చేరే పరిస్థితి ఉందని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. - **న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**



(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

దిల్లీ తరలిన సీపీఐ నాయకులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: బద్లావ్ జరూర్ హై - మార్పు రావాలి నినాదంతో చేపట్టిన చలో దిల్లీ కార్యక్రమానికి జిల్లా నుంచి సీపీఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. దీనిలో భాగంగా తాడేపల్లిగూడెం రైల్వేస్టేషన్ నుంచి ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో సోమవారం దిల్లీ పయనమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ స్థాయిలో వినిపించడంతోపాటు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ చలో దిల్లీ కార్యక్రమానికి బయలుదేరామని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తెలిపారు.

సీఎం సహాయనిధి అందజేత

చెక్కు అందిస్తున్న బాబ్జి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రతి పేదవాడు ఆరోగ్య విషయంలో ఇబ్బందులు పడకుండా ఉండాలని ముఖ్యమంత్రి సహాయనిధిని ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్నారని ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమబోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి అన్నారు. పట్టణానికి చెందిన మెల్ల మనోజ్‌కు సోమవారం భాగ్యలక్ష్మి పేటలోని తెదేపా కార్యాలయంలో ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీ రూ.1,55,121 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..	
తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం మసీదు రోడ్డులో మురుగుబోదె నిండుకోవడంతో భరించలేని దుర్వాసన వస్తుంది. - **వెంకట్, స్థానికుడు**

✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? తాడేపల్లిగూడెం గ్యాస్ పంపు రోడ్డులో పురపాలక కుళాయి నీరు రంగుమారి రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - **రవి, స్థానికుడు**

✔ పురపాలక కుళాయినీరు పరిశుభ్రంగా అందేలా చర్యలు చేపడతాం. - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

తణుకు పట్టణం న్యూస్‌టుడే: ? మండలంలోని వేల్పూరు కావలిపురం రోడ్డులో వీధి కుక్కలు వాహనదారుల వెంటపడి కరుస్తున్నాయి. - **స్థానికులు**

✔ కుక్కలకు శస్త్ర చికిత్సలు చేస్తున్నాం. - **రామ్‌కుమార్, కమిషనర్**

ప్లేటు తప్పనిసరి.. వినకపోతే కేసు తప్పదుమరి

తణుకు, న్యూస్‌టుడే: మనిషికి గుర్తింపు కార్డు ఎంత అవసరమో వాహనానికి నంబర్ ప్లేట్ అంతే ముఖ్యం. రవాణా శాఖ నిబంధనల ప్రకారం హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (హెచ్‌ఎస్‌ఆర్‌పీ) మాత్రమే వాహనాలకు బిగించాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి. కానీ అనేక మంది తమ వాహనాలకు రకరకాల ఫ్యాన్సీ ప్లేట్లు అమర్చుకోవడం, అసలు ప్లేట్లు బిగించకపోవడం తదితర ప్లేట్లు వాడటం వంటి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారు. తణుకు రవాణా శాఖ పరిధిలో సుమారు ద్విచక్రవాహనాలు 20వేలు, ఆటోలు 2వేలు, నాలుగు చక్రాల వాహనాలు 8వేల వరకు ఉంటాయి. ఇవి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వేలల్లో వాహనాలు తిరుగుతుంటాయి.

తనిఖీ చేస్తున్న పోలీసులు

హెచ్‌ఎస్‌ఆర్‌పీ ఉంటే.. హెచ్‌ఎస్ఆర్‌పీ నంబర్ ప్లేటు ఉంటే సీసీ కెమెరాలు దూరంగా ఉన్నా సులువుగా గుర్తిస్తాయి. వాహనంపై ఉన్న వ్యక్తుల ముఖాన్ని సైతం గుర్తించడంతో పోలీసులు నేరస్తులను సులువుగా పట్టుకోగలరు.

నేరాలకు ఆస్కారం.. వాహనాల నంబరు ప్లేట్లు నిబంధనల ప్రకారం లేకపోతే పలు నేరాలకు ఆస్కారం ఏర్పడుతుంది. ముఖ్యంగా చోరీలతో పాటు రోడ్డు ప్రమాదాల్లో నిందితులను పట్టుకునేందుకు వాహనాల నంబర్ ప్లేట్లు కీలకంగా మారుతాయి. దీన్ని నివారించేందుకు ప్రభుత్వం హైసెక్యూరిటీ ప్లేట్లను తప్పనిసరి చేసింది. ఇటీవల కాలంలో వాహన దొంగతనాలు అధికంగా జరగడం వాటిలో చాలా వాటికి నంబర్ ప్లేట్లు లేకపోవడం, సక్రమంగా ఉండకపోవడంతో వాటిని పట్టుకోవడం పోలీసులకు కష్టతరంగా మారింది.

జరిగే పరిణామాలు.. హైసెక్యూరిటీ ప్లేట్లు లేకపోతే ఎలాంటి లావాదేవీలు జరపలేరు. సీజ్ చేసే అవకాశం ఉంది. నంబర్ ప్లేట్ లేని వాహనాలకు ఫిట్‌నెస్, బీమా సదుపాయం కల్పించరు. రకరకాల మోడళ్లతో ప్లేట్లు బిగిస్తే ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేస్తారు.

ఇవి చట్టరీత్యా నేరం.. ప్రామాణికం కాని ప్లేట్లు ఉపయోగించడం, హైసెక్యూరిటీ ప్లేట్లు కాకుండా ఫ్యాన్సీ ప్లేట్లు బిగించడం, విరిగిన, వంగిన, తుప్పుపట్టిన ప్లేట్లు ఉపయోగించడం, వాహనానికి ముందు, వెనుక ప్లేట్లు లేకపోవడం. ప్లేట్లపై పోలీస్, ప్రెస్, ఆర్మీ, ఎమ్మెల్యే, ఎంపీ వంటి రాతలు రాయడం.

తనిఖీలు పెంచాం.. వాహనాల తనిఖీలు పెంచాం. వాహనాలకు హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్ ఉండాలి. నిబంధనలు పాటించకుండా నకిలీ, ఫ్యాన్సీ నంబర్ ప్లేట్లు అమర్చినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. - **వెంకటరమణ, పట్టణ సీఐ**

వీరేశ్వరస్వామికి విశేష అలంకరణ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారిని సోమవారం విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు రామేశ్వరపు రమేశ్‌శర్మ అందజేసిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రామేశ్వరస్వామికి అభిషేకాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: నత్తారామేశ్వరంలోని రామేశ్వరస్వామికి సోమవారం సుగంధద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రామేశ్వరపు రామలింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం స్వామిని విశేషంగా అలంకరించారు.

మాల్స్‌లో అధికారుల తనిఖీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని పలు మాల్స్‌లో ఆహార భద్రత అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఐపీఎంఎం డైరెక్టర్ ఆదేశాల మేరకు పలు కంపెనీలకు చెందిన ఇంగువను విక్రయించవద్దని నిర్వాహకులకు సూచించారు. సహాయ ఫుడ్ కంట్రోలర్ ఎ.ఎస్.ఆర్.రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారులు కె.వి.శ్రీధర్‌రెడ్డి, ప్రణీత్‌కుమార్ పాల్గొన్నారు.

మాతృభాష పరిరక్షణకు పాటుపడాలి

మాట్లాడుతున్న సరళాదేవి

తణుకు, న్యూస్‌టుడే: గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తారకపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి ఎన్‌వీ. రామ్‌కుమార్ అధ్యక్షతన అమృతవాణి పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శంకర శాస్త్రి, క్లబ్ జిల్లా నాయకురాలు వావిలాల సరళాదేవి పాల్గొని మాట్లాడారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మాతృభాష పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు బత్తుల వెంకటరమణ, ఎం.జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి: ఐజీ

మాట్లాడుతున్న అశోక్‌కుమార్, పక్కన ఎస్పీ తదితరులు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు విధి నిర్వహణలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ సూచించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనేందుకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులతో సోమవారం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1300 మంది సిబ్బందితో ముఖ్యమంత్రికి భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. కేటాయించిన పరిధుల్లో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చూడాలన్నారు. రోప్ పార్టీలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్, చెక్‌పోస్టుల నిర్వహణలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఐజీ దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నందున ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సూచించారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

గణపవరం, న్యూస్‌టుడే: కామవరపుకోట వేదికగా నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో గణపవరం పీఎంశ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. సబ్ జూనియర్ విభాగంలో రుద్ర హాసిని, పాండ్రంకి జ్యోతి, పి.వర్షిత, జూనియర్ విభాగంలో ఎం.వైష్ణవి, పి.మనస్విని, ఎం.తేజస్విని, కె.శ్రీనిధి, జె.శిరీష, ఎం.దివ్య, బి.చైతన్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు హోతా ఆంజనేయులు, ఎంఈవో జి.బాలయ్య, ఎంపీపీ రాము, జడ్పీటీసీ సభ్యురాలు సోమలక్ష్మి అభినందించారు.

ఇరగవరం మండలంలో 240 పోలింగ్ కేంద్రాలు

కార్యాలయంలో తుది జాబితా ప్రదర్శిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇరగవరం మండలం పోలింగ్‌స్టేషన్ల తుది జాబితా ప్రకటించినట్లు ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు సంబంధించి 240 పోలింగ్ స్టేషన్లు తుది జాబితాగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ తుది పోలింగ్‌స్టేషన్ల జాబితాను సంబంధిత గ్రామ పంచాయతీలు, ముఖ్య ప్రదేశాలు, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ప్రదర్శించినట్లు తెలిపారు.

నిలిచిన రైళ్లు.. ప్రయాణికుల అవస్థలు

రైలు దిగి రోడ్డుపైకి వచ్చిన ప్రయాణికులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో సోమవారం ఉదయం సుమారు 3గంటల సేపు రైళ్లు నిలిచిపోయాయి. దీనిలో ప్రధాన రైళ్లు అయిన రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ నవాబ్‌పాలెంలో, బొకారో ఎక్స్‌ప్రెస్ తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అందుబాటులో ఉన్నవారు రైలు దిగి బస్సు, కారులపై వెళ్లేందుకు సిద్ధమయ్యారు. దీనిపై తాడేపల్లిగూడెం స్టేషన్ మాస్టారు వెంకట్రావుని వివరణ కోరగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో గూడ్స్ రైలు పట్టాలు తప్పగా ఆయా పనులు పూర్తయ్యే వరకు రైళ్లు నిలుపుదల జరిగిందన్నారు.

వేధింపుల అధికారిపై చర్యలకు వినతి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తలను వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న ఉమ్మడి జిల్లాల డీసీఎంను విధుల నుంచి తొలగించాలని ఆశా వర్కర్ల సంఘం(సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిరి బేగం, లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అతడిపై ఈ ఏడాది మే 25న భీమవరం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు కాగా.. పలుకుబడి ఉపయోగించి స్టేషన్‌బెయిల్‌పై బయటకు వచ్చినట్లు పేర్కొన్నారు.

బాధితులకు పీఎం ఆర్‌ఎఫ్ వరం

నాయకులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: బాధితులకు పీఎం ఆర్‌ఎఫ్ వరమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శ్రీభ్రమరాంబ మల్లికార్జున కరికాల భక్త అన్నదాన సత్రం-శ్రీశైల ఆధ్వర్యంలో పేదలకు విద్య, వైద్యం నిమిత్తం సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని వేల్పూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు.

పీఏంపీ నూతన భవనం ప్రారంభోత్సవం.. వేల్పూరు పంచాయతీ తరపున కేటాయించిన 3సెంట్లు స్థలంలో పీఎంపీ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అండ్ ల్యాబ్స్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభించారు.

నేడు ఓగిడిలో ఎమ్మెల్యే పర్యటన.. తణుకు, న్యూస్‌టుడే: ఇరగవరం మండలం ఓగిడి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే ఆరిమిల్లి పర్యటించనున్నట్లు ఇరగవరం ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 7గంటలకు ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ చేస్తారన్నారు.

3న 100 అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు.. తణుకు, న్యూస్‌టుడే: సెప్టెంబరు 3న మున్సిపాలిటీ పరిధిలో ఒకే రోజు దాదాపు రూ.17 కోట్లు విలువైన 100 అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ పేర్కొన్నారు. 3న జరిగే కార్యక్రమాలపై సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణంలోని ముఖ్యనాయకులు, ఇన్‌ఛార్జులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

గుంత.. ప్రయాణానికి చింత

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారి వెంబడి అనుసంధాన రహదారి ఉంది. దీని ప్రారంభంలో జాతీయ రహదారికి వెళ్లే వైపు పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వాహన చోదకులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధానంగా రాత్రి సమయాల్లో ఇబ్బందిగా మారిందని వాహన చోదకులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

రక్షణ గోడ లేక ఇక్కట్లు

పెంటపాడు (తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు నుంచి అలంపురం వెళ్లే ప్రధాన రహదారి రాచర్ల గ్రామంలో కల్వర్టు రక్షణ గోడ కూలి ప్రమాదకరంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో కల్వర్టు వద్ద ఎలాంటి రక్షణ చర్యలు లేవు. మరో పక్కన ప్రధాన పంట కాలువ ఉంది. దీని వల్ల వాహన చోదకులు ప్రమాదకర పరిస్థితిలో ప్రయాణం సాగిస్తున్నారు. అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా నడక దారి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం కడకట్ల నూతన పైవంతెన వెంబడి ఏర్పాటు చేసిన పాదబాట కుంగి ప్రమాదకరంగా మారింది. దీంతో ఆయా మార్గాన రాకపోకలు సాగించే పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. వంతెనపై నుంచి కిందకు దిగితే వాహనాలతో ప్రమాదంగా మారింది. అధికారులు స్పందించి కాలిబాట మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

మరమ్మతులకు చర్యలు.. కుంగిన కాలిబాట మరమ్మతులకు చర్యలు చేపట్టాం. త్వరితగతిన పూర్తి చేసి సమస్య పరిష్కరిస్తాం. - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

ఈఎస్‌ఐ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

వైద్యుడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తణుకు, న్యూస్‌టుడే: కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం తణుకు ఈఎస్‌ఐ 30 పడకల ఆసుపత్రి వెంటనే నిర్మాణం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఈఎస్‌ఐ డిస్పెన్సరీ వైద్యుడు ఎం.సింహాద్రి దొంతలరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రతాప్, మండల కన్వీనర్ గుబ్బల గోపి మాట్లాడుతూ.. తణుకు ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సుమారు 30 వేల మంది కార్మికులు పనిచేస్తుంటారన్నారు. ప్రతి నెలా వీరి జీతాల నుంచి ఈఎస్‌ఐకు డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ సరైన వైద్యం అందడంలేదన్నారు. 30 పడకల ఆసుపత్రికి ఇక్కడ అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఎందుకు నిర్మాణం చేయడంలేదని ప్రశ్నించారు. మహిళా వైద్యురాలు లేకపోవడం, రక్తపరీక్షలు జరగకపోవడం కార్మికులకు ఇబ్బందులుగా ఉందన్నారు. ఈ కారణంగా ప్రతి చిన్న సమస్యకు రాజమండ్రి పరుగులు పెట్టాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, నాగరత్నం, అయ్యప్ప, నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలువ గట్టు.. వ్యర్థాలతో నిండేట్టు

ఉంగుటూరు ఏలూరు కాలువ గట్టు డంపింగ్ యార్డుగా మారింది. ఇళ్లలోని చెత్తను కొందరు కాలువ గట్టుపై పడేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. కాలువ జలాలు సైతం కలుషితమవుతున్నాయి.

-న్యూస్‌టుడే, నారాయణపురం

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్

పెంటపాడు (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం ముదునూరులో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి జేవీఎన్ గోపాలం అన్నారు. పెంటపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలం, సీపీఎం మండల కన్వీనర్ సిరపరపు రంగారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్ల పుల్లారెడ్డి, సీపీఎం శాఖా సభ్యుడు వద్దు సత్యనారాయణలు మాట్లాడుతూ.. ముదునూరు గుబ్బల మంగమ్మ గుడి వద్ద నుంచి కర్రపేట వరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం 2024 అధికారంలోకి వచ్చిన తరువాత ఇళ్లపట్టాలు, స్థలాలు ఇస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. అనంతరం ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ సీతారత్నానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బొంకురు నాగేశ్వరరావు, బర్లబాలాజీ, దుర్గ, నాగమ్మ, జి.రామలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

అడపాదడపా వర్షాలకే.. అడుగులు పడట్లే

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీల కోసం లోతట్టు ప్రాంతాలలో స్థలాలను కేటాయించడంతో లబ్ధిదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే చాలు కాలనీ దారులు ఛిద్రంగా మారుతున్నాయి. ఆ దారుల్లో అడుగు పెట్టలేని పరిస్థితి. అడపాదడపా కురిసిన వర్షాలకే కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. కాలనీల్లో ద్విచక్రవాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. పనికిరాని స్థలాలను, చెరువులను అంటగట్టిన గత ప్రభుత్వ స్థలాలను రద్దుచేసి ఉపయోగకరమైన స్థలాలను అందజేయాలంటూ ప్రజలు కోరుతున్నారు.

జగనన్న కాలనీలో రోడ్డు దుస్థితి

మండలం	మొత్తం లేఅవుట్లు	మంజూరు చేసిన ఇళ్లు	పూర్తి చేసినవి	పూర్తికానివి
అత్తిలి	45	597	429	168
ఇరగవరం	37	751	509	242
తణుకు రూరల్	21	1563	1306	257
తణుకు అర్బన్	5	2634	901	1733
మొత్తం	108	5545	3145	2400

నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో.. కాలనీలు కాదు ఊళ్లనే నిర్మిస్తున్నామని గత ప్రభుత్వంలో నాయకులు ఊదరగొట్టారు. క్షేత్రస్థాయిలో మాత్రం నివాసయోగ్యం కాని భూములను పేదలకు అంటగట్టారు. పలు చోట్ల లేఅవుట్లు ఏర్పాటు చేసినా సరైన మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు నానాఅవస్థలు పడుతున్నారు. అత్తిలి, ఇరగవరం, తణుకు మండలాల్లో 108 లేఅవుట్లలో 5,545 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. వీరిలో 3,145 మంది మాత్రమే నిర్మాణాలు పూర్తిచేశారు. లేఅవుట్లలోకి భవన నిర్మాణ సామగ్రి తీసుకెళ్లలేని పరిస్థితి ఒకచోట అయితే, ఆర్థిక ఇబ్బందులతో మరికొందరు, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో శ్మశానాల వద్ద స్థలాలు ఇవ్వడంతో ప్రజలు నిర్మాణాలు చేపట్టలేదు.

మౌలిక సదుపాయాలు లేక..

అత్తిలి జగనన్న కాలనీలో గత ఐదేళ్ల నుంచి నివాసం ఉంటున్నాం. కనీసం మంచినీటి సౌకర్యం కానీ, డ్రెయినేజీలు, రోడ్లు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాం. మౌలిక సదుపాయాలు కల్పించేలా కూటమి నాయకులు సహాయం చేయాలి. - **మానేపల్లి సత్యవతి, అత్తిలి**

క్షేత్రస్థాయి సర్వే.. ప్రస్తుతం నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న స్థలాలను క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా పనికిరాని స్థలాలను ప్రజలకు కొనుగోలు చేశారని జగనన్న కాలనీ లబ్ధిదారులు వాపోయారు. నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

దాడి కేసులో నిందితులకు శిక్ష

తణుకు, (ఇరగవరం) న్యూస్‌టుడే: దాడి చేసిన ఘటనలో ఓ నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా, మరొకరికి రూ.1000 జరిమానా విధిస్తూ.. న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు ఇరగవరం ఎస్సై ఎండీ నసీరుల్లా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఇరగవరం మండలానికి చెందిన ఓ వ్యక్తి 2024 ఫిబ్రవరి 23న రాత్రి తన పని ముగించుకుని ఇంటికి వెళ్లాడు. ఇంట్లో తన భార్యతో పాటు చీల్లే సునీల్ అనే వ్యక్తి ఉండటాన్ని గమనించాడు. అతను ఎందుకు వచ్చాడని ప్రశ్నించడంతో భార్య, సునీల్ ఇద్దరూ భర్తను ఇంటి నుంచి బయటకు గెంటేసి దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనపై ఆయన అప్పట్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై డి.ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి 2024 జూన్ 24న ఛార్జిషీట్ వేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ ఈ.హనుమంతరావు వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలను విన్న అనంతరం తణుకు ఫస్ట్ ఏజీజే కోర్టు న్యాయమూర్తి జి.స్వర్ణ పై విధంగా తీర్పునిచ్చినట్లు ఎస్సై వివరించారు.

అంకితభావంతో పని చేస్తేనే మన్ననలు

గణపవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తేనే ప్రజల నుంచి మన్ననలు లభిస్తాయన్నారు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో పీవీ సత్యనారాయణ ఉద్యోగ విరమణ సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా అమలు చేశారని కొనియాడారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తూరి కృష్ణంరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జనసేనాని లక్ష్యం

శ్రేణులకు సూచనలిస్తున్న ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జనసేనాని పవన్ కల్యాణ్ ముందుకెళ్తున్నారని.. ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. స్థానిక విడిది కార్యాలయంలో పార్టీ నాయకులతో సోమవారం సమావేశమై మాట్లాడారు. సెప్టెంబరు 2న యువజన విభాగం ప్రారంభంతోపాటు భారీ ప్రదర్శన చేపట్టాలని సూచించారు. ★ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుపై ఏపీఐఐసీ ఏలూరు జోనల్ మేనేజర్ కె.బాబ్జితో ఎమ్మెల్యే ధర్మరాజు చర్చించారు. భూముల గుర్తింపు, మౌలిక వసతుల కల్పన తదితరాలపై సూచనలిచ్చారు. ★ ఏలూరు విడిది కార్యాలయంలో ఎంపీ మహేశ్ కుమార్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో అభివృద్ధిపై చర్చించారు.

స్టార్టప్‌లకు పెట్టుబడే కీలకం

పాలకొల్లు, న్యూస్‌టుడే: యువత మొదలుపెట్టే ప్రారంభ దశ స్టార్టప్‌లకు పెట్టుబడి ఎంతో కీలకమని తణుకు ఎస్.సి.ఐ.ఎం. ప్రభుత్వ కళాశాల కామర్స్ అధ్యాపకుడు ఐ.వి.నారాయణరావు అన్నారు. ప్రారంభ దశ-పారిశ్రామికవేత్తల అవకాశాలు అనే అంశంపై ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా మాట్లాడారు. స్పష్టమైన వ్యాపార నమూనా, మార్కెట్‌పై అవగాహన, ఆర్థిక ప్రణాళికతో పాటు సమర్థవంతమైన బృందం ఉంటేనే వ్యాపార ఆలోచనలు స్టార్టప్‌గా మారడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ కె.రత్నమాణిక్యం, అధ్యాపకులు టి.కృష్ణ, బి.వెంకటస్వామి, ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నారాయణ

ప్రకటన

In the Court of the Civil Judge; (Senior Division): Tanuku

F.D.I.A No.02/2026 in O.S.No.52/2023

Between:

మేక వీర ప్రతాప్ చౌదరి ...పిటిషనర్ / వాది

మరియు

బలువు నాగలక్ష్మి మంగతాయారు ...రెస్పాండెంటు / ప్రతివాది

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాది:

బలువు నాగలక్ష్మి మంగతాయారు, W/o సత్యనారాయణ, హిందు, స్త్రీ, 42 సం॥లు, బిజినెస్, డో.నెం.17-25-4/2, కరుటూరి వారి వీధి, ఉండ్రాజవరం రోడ్, తణుకు టౌన్ & మండలం. పై నెంబరు దావా గ్రంధములో మీరు ప్రతివాది అయివున్నారు. O.S.No.52/2023 లో వాది డిక్రీ పొందివున్నారు. F.D.I.A No.02/2026 మీరు రెస్పాండెంటు / ప్రతివాది అయివున్నారు. పై నంబరు దావా గ్రంధము F.D.I.A No.02/2026 నందు శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **23.09.2026**న మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా, అట్లు కానియెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

నీలం హరీష్ నాయుడు L.L.B

అడ్వకేట్, తణుకు, సెల్: 92932 22187